


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 112, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, సోమవారం - 27 - మే - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## దైవ దర్శనానికి వెళ్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం.. 12 మంది మృతి


2

లఖ్‌నవూ: ఆగి ఉన్న బస్సును ముందు నుంచి వస్తున్న డంపర్ ఢీకొట్టడంతో డంపర్‌పై బస్సు ఎగిరి పడింది. ఈ ప్రమాదంలో(%=శ్మిఃస ాూఎిఱఅవత్%) 12 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షాజహాన్‌పుర్ ఖుతార్ పట్టణంలోని తికునియా నుంచి గోలా వైపు రెండు కిలోమీటర్ల దూరంలో ఓ ధాబా ఉంది. లఖింపుర్ ఖేరీ నుంచి ఓ ప్రైవేట్ బస్సు శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ధాబా వద్ద ఆగింది. కొంత మంది బస్సు దిగి భోజనం చేసేందుకు వెళ్లగా చాలా మంది ప్రయాణికులు బస్సులోనే కూర్చున్నారు. అదే సమయంలో ఖుతార్ నుంచి వస్తున్న బ్యాలస్ట్ లోడ్ అయిన డంపర్ బస్సును ఢీకొట్టింది. ఆ తర్వాత డంపర్ బస్సుపై పడింది. ప్రమాద సమాచారాన్ని స్థానికులు పోలీసులకు చేరవేశారు. ఈ ఘటనలో 12 మంది మృతి చెందగా, 30 మందికి పైగా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. మిగతా..2లో

## కష్టాల్లో మాల్దీవులు.. ఆదుకోవాలంటూ అంతర్జాతీయ సమాజానికి విజ్ఞప్తి


2

మాల్దీవులు, ఆటిగ్వా, బార్బుడా సంయుక్త అధ్యక్షతన సోమవారం సదస్సు

వాతావరణ మార్పులతో సముద్రమట్టాలు పెరిగిపోతున్నాయన్న మాల్దీవుల అధ్యక్షుడు

ధనిక దేశాల సాయం లేకుండా గట్టెక్కడం కష్టమని వ్యాఖ్య

అంతర్జాతీయ సమాజం నుంచి తగినన్ని నిధులు రావట్లేదని ఆందోళన

ఢిల్లీ: పర్యావరణ మార్పుల కారణంగా అవస్థలు పడుతున్న

## ఆర్వో సీల్ లేని పోస్టల్ బ్యాలెట్లపై స్పష్టత ఇచ్చిన ఈసీ



2

## రెమాల్ తుఫాన్ ఎఫెక్ట్.. ఎయిర్‌పోర్ట్ క్లోజ్


2

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం తుఫానుగా మారింది. ఆదివారం అర్ధరాత్రి పశ్చిమ బెంగాల్, మిగతా..2లో

## హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నందమూరి బాలకృష్ణ



జూబ్లీహిల్స్ లోని రేవంత్ రెడ్డి నివాసానికి వచ్చిన బాలకృష్ణ

రేవంత్ రెడ్డితో సమావేశం

బాలయ్యతో పాటు రేవంత్ నివాసానికి వచ్చిన బసవతారకం ట్రస్టు సభ్యులు

హైదరాబాద్ : టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ తెలంగాణ మిగతా..2లో

# ఎన్డీయేకు మెజారిటీ తగ్గితే బాబు చక్రం తిప్పుతారా ?

2లో

- బాబుకు ఎన్డీయే కన్వీనర్ పదవిని కూడా కట్టబెట్టడానికి బీజేపీ సిద్ధం
- ఎన్డీయే 250 నంబర్ దగ్గర ఇటు ఇండియా కూటమి 200 నంబర్ దగ్గర ఆగిపోతాయి
- బాబు ఇప్పటికి పాతికేళ్ల క్రితమే కేంద్రంలో కూటములు కట్టడంలో స్పెషలిస్ట్ గా పేరు
- బాబు మాట వినేందుకు చాలా పార్టీలు కూడా సిద్ధంగా ఉంటాయి



బాబుకు ఎన్డీయే కన్వీనర్ పదవిని కూడా కట్టబెట్టడానికి బీజేపీ సిద్ధంగా ఉందని అంటున్నారు. ఇక చంద్రబాబు ఉన్న కూటమికి మెజారిటీ సాధించడం కష్టసాధ్యం కాబోదని కూడా జాతీయ స్థాయిలోనూ చర్చ సాగుతోంది.

అమరావతి : దేశంలో రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. నాలుగు వందల సీట్లు ఎన్డీయేకు ఖాయమంటూ రంగంలోకి దిగిన బీజేపీ నేతలు ప్రచారం చివరికి వచ్చేసరికి మాత్రం ఆ మాట మాట్లాడటం తగ్గించారు. మేమే అధికారంలోకి వస్తామని అంటున్నారు. ఇండియా కూటమి గెలవదు అని జోస్యం చెబుతున్నారు. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు ఈసారి హంగ్ పార్లమెంట్ వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అంటే అటు ఎన్డీయే మిగతా..2లో

## రాజ్‌కోట్ ప్రమాదంలో విస్తుగొల్పే విషయాలు...

### ఒకటే ఎమర్జెన్సీ ఎక్జిట్, ఎన్వోసీ లేనేలేదు


2

రాజ్‌కోట్: గుజరాత్‌లోని రాజ్ కోట్ గేమింగ్ జోన్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో తొమ్మిది మంది పిల్లలు సహా మృతుల సంఖ్య 33కి చేరింది.విషాద ఘటనపై గుజరాత్ హైకోర్టు స్పెషల్ బెంచ్ ఆదివారం ప్రత్యేకంగా విచారించింది. ఈ ఘటనలో విస్తుగొల్పే విషయాలు బయటపడుతున్నాయి. గేమింగ్ జోన్ కు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ కూడా లేదని అగ్నిమాపక అధికారులు తెలిపారు. పైగా ఆ జోన్ కు రాకపోకలకు ఒకే దారి ఉందని చెప్పారు. ప్రమాదం జరిగిన విషయాన్ని గుర్తించి ప్రజలు పెద్ద సంఖ్యలో ఎక్జిట్ నుంచి బయట పడాలని చూశారు.అప్పటికే ఎగ్జిట్ మూసుకుపోవడంతో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయినట్లు వివరించారు. ఘటనకు కారకులైన గేమింగ్ జోన్ మిగతా..2లో

# దేశంలో బీజేపీ-ఎన్డీఏ తుఫాన్ వీస్తుంది

- మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు దేశం నిర్ణయించింది
- సదుద్దేశాలు, విధానాల కారణంగా మూడోసారి 'మోదీ సర్కార్' రాబోతుందన్న ప్రధాని
- ఇండియా కూటమి కుల, మతపరమైనదని వ్యాఖ్యానించిన మోదీ
- ఉత్తరప్రదేశ్‌లో 7వ దశ ఎన్నికల ప్రచారంలో విపక్షాలపై ప్రధానమంత్రి విమర్శలు



సదుద్దేశాలు, విధానాల కారణంగా బీజేపీ-ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని మూడోసారి ఏర్పాటు చేయాలని దేశం నిర్ణయించుకుందని ఆయన వ్యాఖ్య

ఢిల్లీ: జూన్ 4న మరోసారి మోదీ సర్కారు కొలువుదీరడం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఇప్పటికే ముగి సిన ఆరు దశల ఎన్నికల పోలింగ్‌లో దేశం ఈ మేరకు నిర్ణయించిందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ-ఎన్డీయే కూటమి మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబో తోందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. సదుద్దేశాలు, విధానాల కారణంగా బీజేపీ-ఎన్‌డీఏ ప్రభుత్వా న్ని మూడోసారి ఏర్పాటు చేయా లని దేశం నిర్ణయించు కుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఉత్తరప్రదేశ్‌లోని మిగతా..2లో

## త్వరలో అసెంబ్లీ ఎన్నికలు..!



2లో

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల వేళ జమ్ముకశ్మీర్‌లో ఓటర్లు.. పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. దీంతో రాష్ట్రంలో ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగింది. ఆ క్రమంలో జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్ది రోజుల్లో నగారా మోగే అవకాశముంది. అయితే జమ్ము కశ్మీర్‌లో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలి రావడంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదివారం న్యూఢిల్లీలో స్పందించారు. ఓటింగ్ శాతం పెరగడంతో జమ్ము కశ్మీర్ అసెంబ్లీకి తొందరగా ఎన్నికలు నిర్వహించాలన్నట్లుగా సంకేతాలు కనిపించాయన్నారు. పోలింగ్ కేంద్రాలకు భారీగా ప్రజలు చేరుకోవడం తమను సైతం ఉత్సహపరిచిందని చెప్పారు. ఇక యువత, పెద్దలు, ప్రజలు ఇలా అందరు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనేందుకు పోలింగ్ కేంద్రాలకు సంతోషంగా తరలి వచ్చారని పేర్కొన్నారు. తమ ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రజలు భాగస్వామ్యమైనట్లు స్పష్టమైందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. మరోవైపు 2024 సెప్టెంబర్ మిగతా..2లో

# 50 రోజుల్లోనే రూ.1100 కోట్ల కుంభకోణం..

అధికారంలోకి వచ్చీ రాగానే స్కాంలకు తెరలేపిందని ఫైర్

సన్నబియ్యం కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయన్న మాజీ మంత్రి

గ్లోబల్ టెండర్ల పేరుతో కుంభకోణం చేసిందని ఆరోపణ


వివరాలు 2లో..

హైదరాబాద్, : రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి నిప్పులు చెరిగారు. రైతన్నల నుంచి సేకరించిన ధాన్యంపై కన్ను వేసి అవినీతి దందాకు ఈ సర్కార్ తెర తీసిందని ఆయన ఆరోపించారు. సన్న బియ్యం కొనుగోలులో రూ. వెయ్యి కోట్ల కుంభకోణం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ఈ కుంభకోణంలో ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు ఢిల్లీ పెద్దల ప్రమేయం కూడా ఉందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అంటే స్కీమ్‌లు.. మిగతా..2లో

## ఇండియా కూటమి గెలిస్తే ప్రధాని ఎవరంటే...



- కౌన్ బనేగా కరోడ్ పతి అంటూ కాంగ్రెస్ చీఫ్ వ్యాఖ్య
- కూటమిలోని పార్టీల ప్రతినిధులంతా కూర్చొని డిసైడ్ చేస్తామని వెల్లడి
- 2004లో కాంగ్రెస్ నేతలంతా సోనియా ప్రధాని కావాలన్నారు.. కానీ మన్మోహన్ సింగ్ ప్రధాని సీట్లో కూర్చున్నారని గుర్తుచేసిన ఖర్గే

ఢిల్లీ : కేంద్రంలో విపక్షాల కూటమి మెజారిటీ సీట్లను గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ప్రధాని సీటు ఎవరిని మిగతా..2లో

## ఒక కంటికి కాటుక పూసి, మరో కంట్లో కారం పెడుతున్నారు

2లో



పల్నాడు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో దారుణాలు

అధికార యంత్రాంగం దుర్మార్గంగా ప్రవర్తిస్తోందని ఆరోపణ

వైసీపీని బలోపేతం చేసిన నాయకులను వేధిస్తున్నారని ఫైర్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో అధికార యంత్రాంగం తీరు దారుణంగా ఉందని వైసీపీ నేత పేర్ని నాని మండిపడ్డారు. మిగతా..2లో

# దైవ దర్శనానికి వెళ్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం.. 12 మంది మృతి

మొదటి పేజి తరువాయి

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షాజహాన్‌పుర్ ఖుతార్ పట్టణంలోని తికునియా నుంచి గోలా వైపు రెండు కిలోమీటర్ల దూరంలో ఓ ధాబా ఉంది. లఖింపుర్ ఖేరీ నుంచి ఓ ప్రైవేట్ బస్సు శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ధాబా వద్ద ఆగింది. కొంత మంది బస్సు దిగి భోజనం చేసేందుకు వెళ్లగా చాలా మంది ప్రయాణికులు బస్సులోనే కూర్చున్నారు. అదే సమయంలో ఖుతార్ నుంచి వస్తున్న బ్యాలస్ట్ లోడ్ అయిన డంపర్ బస్సును ఢీకొట్టింది. ఆ తర్వాత డంపర్ బస్సుపై పడింది. ప్రమాద సమాచారాన్ని స్థానికులు పోలీసులకు చేరవేశారు. ఈ ఘటనలో 12 మంది మృతి చెందగా, 30 మందికి పైగా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. బస్సులో దాదాపు 75 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను వైద్య కళాశాలకు తరలించి చికిత్స అందిస్తున్నామని పోలీసులు తెలిపారు. బాధితులంతా సిధౌలిలోని కమ్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బడా జాతా గ్రామానికి చెందిన వారని.. పూర్ణగిరి మాతను దర్శించుకునేందుకు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని చెప్పారు. మృతుల్లో మహిళలు, పిల్లల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రుల ఆర్తనాదాలతో అక్కడంతా భయానక వాతావరణం నెలకొంది. క్రేన్ సాయంతో డంపర్‌ని తీయడానికి అరగంటకుపైగా సమయం పట్టింది. ఘటనపై యోగీ ఆదిత్యనాథ్ సర్కార్ విచారం వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చింది.

# కష్టాల్లో మాల్దీవులు.. ఆదుకోవాలంటూ అంతర్జాతీయ సమాజానికి విజ్ఞప్తి

సముద్ర మట్టాలు పెరిగిపోతున్నాయని, వాటి నుంచి రక్షణ కల్పించేందుకు తమకు ధనిక దేశాల సాయం కావాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 0.003 ఉద్గారాలు మాత్రమే మాల్దీవుల నుంచి వెలువడుతున్నాయని తెలిపారు. కానీ పర్యావరణ సంక్షోభం, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు నష్టపోతున్న దేశాల్లో మాల్దీవులు ప్రథమస్థానంలో ఉంటోందని ముయిజ్జు ఆవేదన వ్యక్తం చేశారు. ధనిక దేశాలు మానవతా దృక్పథంతో సాయం చేసి మాల్దీవుల లాంటి దేశాలను ఆదుకోవాలని ఆయన అభ్యర్థించారు. పర్యాటకమే ప్రధాన వనరుగా మనుగడ కొనసాగిస్తున్న ద్వీప దేశాలు ప్రతి ఐదేళ్లకొకసారి సమావేశమై అభివృద్ధి చర్యలపై చర్చిస్తాయి. తాజాగా మాల్దీవులు, ఆటిగ్వా, బార్బుడా సంయుక్త అధ్యక్షతన సోమవారం సదస్సు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ముయిజ్జు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నామమాత్రపు అభివృద్ధి సాధించిన దేశాల ఆదాయంతో పోలిస్తే కేవలం 14 శాతం ఆదాయం మాత్రమే ఎస్ఐడీఎస్ దేశాలకు వస్తోందని ముయిజ్జు ఈ సందర్భంగా అన్నారు. సముద్ర మట్టాల పెరుగుదలతో కలిగే నష్టాన్నీ భర్తీ చేసుకునేందుకు తమకు 500 మిలియన్ డాలర్ల నిధులు కావాలని ముయిజ్జు పేర్కొన్నాడు. ధనిక దేశాల సాయం లేకుండా ఈ మొత్తాన్ని సమకూర్చుకోవడం తమకు తలకు మించిన భారమని పేర్కొన్నారు. ఇక పర్యావరణ మార్పుల నుంచి బయటపడేందుకు మాల్దీవులు అనేక చర్యలు చేపడుతోంది. దాదాపు 30 వేల అపార్ట్ మెంట్లతో రాస్ మాలే పేరిట ఓ కృత్రిమ ద్వీపాన్ని నిర్మించింది. ఇందులో అనేక నిర్మాణాలను చైనా సంస్థలకే కట్టబెట్టింది.

# ఆర్వో సీల్ లేని పోస్టల్ బ్యాలెట్లపై స్పష్టత ఇచ్చిన ఈసీ

అమరావతి : రిటర్నింగ్ అధికారి సీల్ (ముద్ర) లేని పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటు విషయంలో నెలకొన్న అనిశ్చితిపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టత ఇచ్చింది. ఆర్వో సీల్ లేకపోయినప్పటికీ పోస్టల్ బ్యాలెట్లను తిరస్కరించవద్దని ఈసీ నిర్దేశించింది. ఆర్వో సీల్ లేకపోయినా... ఆర్వో సంతకం ఉంటే ఆ పోస్టల్ బ్యాలెట్లు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అయితే, ఫారం-13ఏలో అన్ని వివరాలతో పాటు ఆర్వో సంతకం కూడా ఉండాలి... అప్పుడే చెల్లుబాటు అవుతాయని పేర్కొంది. ఒకవేళ ఫారం-13ఏలో ఓటరు సంతకం, ఆర్వో సంతకం, బ్యాలెట్ సీరియల్ నెంబరు లేకపోతే ఆ పోస్టల్ బ్యాలెట్ ను తిరస్కరించవచ్చు అని ఈసీ వివరించింది. ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసింది. పోస్టల్ బ్యాలెట్ల విషయంలో ఈసీ జారీ చేసిన తాజా మార్గదర్శకాలను ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా జిల్లాల రిటర్నింగ్ అధికారులకు పంపించారు.

# రెమాల్ తుఫాన్ ఎఫెక్ట్.. ఎయిర్‌పోర్ట్ క్లోజ్

మొదటి పేజి తరువాయి

ఆదివారం అర్ధరాత్రి పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాల మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. బంగాళాఖాతంలో ఏర్పడిన రెమాల్ తుఫాను పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ దీవుల మధ్య, బంగ్లాదేశ్‌లోని ఖేపుపరా మధ్య తీరాన్ని తాకే అవకాశం ఉందని అంచనా వేసింది. కోల్‌కతాతో సహా పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతంలో రెమాల్ తుఫాను ప్రభావం కారణంగా పెనుగాలులు, భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కోల్‌కతాలోని విమానాశ్రయంలో కార్యాకలాపాలను నిలిపివేశారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సోమవారం ఉదయం 9 గంటల వరకు విమానాశ్రయం మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. తుఫాను ప్రభావంతో ఉత్తర, దక్షిణ 24 పరగణాలు, పుర్బా మేదినీపూర్, హౌరా, హుగ్లీ, జిల్లాల్లో రెడ్ అలెర్ట్ ప్రకటించారు. ఆయా ఈదురు గాలులతో అత్యంత భారీ వర్షాపాతం (24 గంటల్లో 204 మి.మీ కంటే ఎక్కువ) నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. అలాగే, ఉత్తర ఒడిశా, బెంగాల్‌లో సోమవారం తెల్లవారుజాము వరకు భారీ వర్షాలు, ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. రెమాల్ తుఫాను ఉత్తర దిశగా కదులుతూనే ఉందని.. తుఫాను తీరం దాటే సమయంలో గంటకు 110 నుంచి నుంచి 135 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ఐఎండీ అంచనా వేసింది. ఒడిశాలోని మయూర్‌భంజ్, భద్రక్, కెందుజార్, బాలేశ్వర్, జాజ్‌పూర్, కేంద్రపారా, కటక్, జగత్‌సింగ్‌పూర్, ఖుర్ధా, పూరీ జిల్లాల్లో ఆదివారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. రాగల 48 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. అదే సమయంలో త్రిపుర ప్రభుత్వం ఎనిమిది జిల్లాల్లో రెడ్ అలెర్ట్ ప్రకటించింది.

# హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నందమూరి బాలకృష్ణ

మొదటి పేజి తరువాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదు జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన బాలకృష్ణ... పుష్పగుచ్ఛం అందించి సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. బాలయ్యతో పాటు రేవంత్ రెడ్డి నివాసానికి వచ్చిన వారిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ట్రస్టు సభ్యులు కూడా ఉన్నారు. కాగా, బాలకృష్ణ, రేవంత్ మధ్య సమావేశంలో ఏపీ రాజకీయాలు కూడా ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తోంది. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక గత డిసెంబరులోనూ బాలయ్య ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# త్వరలో అసెంబ్లీ ఎన్నికలు..!

మొదటి పేజి తరువాయి




ఆ క్రమంలో జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్ది రోజుల్లో నగారా మోగే అవకాశముంది. అయితే జమ్ము కశ్మీర్‌లో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలి రావడంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదివారం న్యూఢిల్లీలో స్పందించారు. ఓటింగ్ శాతం పెరగడంతో జమ్ము కశ్మీర్ అసెంబ్లీకి తొందరగా ఎన్నికలు నిర్వహించాలన్నట్లుగా సంకేతాలు కనిపించాయన్నారు. పోలింగ్ కేంద్రాలకు భారీగా ప్రజలు చేరుకోవడం తమను సైతం ఉత్సాహపరిచిందని చెప్పారు. ఇక యువత, పెద్దలు, ప్రజలు ఇలా అందరు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనేందుకు పోలింగ్ కేంద్రాలకు సంతోషంగా తరలి వచ్చారని పేర్కొన్నారు. తమ ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రజలు భాగస్వామ్యమైనట్లు స్పష్టమైందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. మరోవైపు 2024 సెప్టెంబర్ లోపు జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు గతంలో కోరింది. అయితే లోక్‌సభ ఎన్నికలతో సమాంతరంగా జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని సుప్రీంకోర్టుకు సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. అందుకు గల కారణాలను సైతం ఆయన అత్యున్నత న్యాయస్థానానికి సోదాహరణగా వివరించారు. సార్వత్రిక ఎన్నికలు పూర్తైన అనంతరం జమ్ము కశ్మీర్ ఎన్నికలు నిర్వహిస్తామని రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జూన్ 4వ తేదీ తర్వాత ఎప్పుడైనా జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగే అవకాశాలు ఉన్నాయన్నది సుస్పష్టం. ఇంకోవైపు 2014, డిసెంబర్‌లో మొత్తం 87 స్థానాలున్న జమ్ము కశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పీడీపీ 28, బీజేపీ 25, ఎన్‌సీ 15, కాంగ్రెస్ పార్టీ 2 అసెంబ్లీ స్థానాలను గెలుచుకున్నాయి. ఆ క్రమంలో బీజేపీ, పీడీపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అయితే 2018లో ఈ సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలింది. ఇక 2019 ఆగస్టులో జమ్ము కశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని మోదీ ప్రభుత్వం రద్దు చేసింది. ఆ క్రమంలో జమ్ము కశ్మీర్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా, లడఖ్‌ను మరో కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆర్టికల్ 370 రద్దు తర్వాత.. జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలి వచ్చారు. అలాగే రాష్ట్ర అసెంబ్లీకి త్వరలో జరగే ఎన్నికల్లో సైతం ప్రజలు భారీగా పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చే వస్తారనే అభిప్రాయం అయితే సర్వత్ర వ్యక్తమవుతుంది.

# ఎన్డీయేకు మెజారిటీ తగ్గితే బాబు చక్రం తిప్పుతారా ?

మొదటి పేజి తరువాయి

మేమే అధికారంలోకి వస్తామని అంటున్నారు. ఇండియా కూటమి గెలవదు అని జోస్యం చెబుతున్నారు. ఈ నేపధ్యం నుంచి చూసినపుడు ఈసారి హంగ్ పార్లమెంట్ వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అంటే అటు ఎన్డీయే 250 నంబర్ దగ్గర ఇటు ఇండియా కూటమి 200 నంబర్ దగ్గర ఆగిపోతాయని అంటున్నారు. అలా జరిగితే ఏ వైపు మొగ్గకుండా ఉన్న వంద మందికి పైగా సీట్లు ఉన్న పార్టీల మద్దతు కీలకం అవుతుంది. అలా చూస్తే ఉత్తరాదిన బీఎస్పీ, తూర్పున ఒడిషా బిజూ జనతాదళ్, ఏపీలో వైసీపీ, తెలంగాణాలో బీఆర్ఎస్ వంటి పార్టీలు కీలక పాత్ర పోషిస్తాయని అంటున్నారు. వీటితో పాటు ఉత్తరాదిన ఏ కూటమిలోనూ చేరని చిన్న పార్టీలు కూడా మరికొన్ని ఉన్నాయని చెబుతున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే ఎన్డీయే కూటమి మెజారిటీకి పాతిక సీట్లు తక్కువలో ఉంటే అపుడు చంద్రబాబు రంగంలోకి దిగుతారు అని అంటున్నారు. నిజానికి చంద్రబాబుని ఎన్డీయే కూటమిలోకి తిరిగి తీసుకోవడం వెనక బీజేపీ పెద్దల దూర దృష్టి కూడా ఉందని అంటున్నారు. బాబు ఇప్పటికి పాతికేళ్ల క్రితమే కేంద్రంలో కూటములు కట్టడంలో స్పెషలిస్ట్ గా పేరు



గడించారు. ఆయన యునైటెడ్ ఫ్రంట్ సృష్టికర్తగా ఉన్నారు. అలాగే ఆయనకు దేశంలోని అనేక జాతీయ పార్టీల నేతలతో సంబంధాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే బాబు కనుక రంగంలోకి దిగితే తటస్థ పార్టీల ఎంపీలను ఈ వైపునకు తీసుకుని వస్తారు అని అంటున్నారు. అది ఆయా పార్టీల అధినాయకత్వాలతో సంబంధం లేకుండా ఫిరాయించేలా కూడా జరగవచ్చు అని అంటున్నారు. మరో వైపు ఇండియా కూటమి నుంచి కూడా కొన్ని పార్టీలను ఈ వైపు గా చేర్చేందుకు బాబుకు శక్తి సామర్ధ్యాలు ఉన్నాయని అంటున్నారు. బాబు మాట వినేందుకు చాలా పార్టీలు కూడా సిద్ధంగా ఉంటాయని చెబుతున్నారు. అంటే చాలా కీలకమైన ఘట్టం ఢిల్లీలో కనుక చోటు చేసుకునే వేళ బాబు అతి ముఖ్య పాత్ర పోషించ బోతున్నారు అని అంటున్నారు. మరో వైపు బాబుకు ఎన్డీయే కన్వీనర్ పదవిని కూడా కట్టబెట్టడానికి బీజేపీ సిద్ధంగా ఉందని అంటున్నారు. ఇక చంద్రబాబు ఉన్న కూటమికి మెజారిటీ సాధించడం కష్టసాధ్యం కాబోదని కూడా జాతీయ స్థాయిలోనూ చర్చ సాగుతోంది. ఏది ఏమైనా ఈసారి ఎన్డీయేకు మెజారిటీ రాకపోతే బాబుదే అసలైన పాత్ర అని అంటున్నారు.

# దేశంలో బీజేపీ-ఎన్డీఏ తుఫాన్ వీస్తుంది

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే ముగి సిన ఆరు దశల ఎన్నికల పోలింగ్‌లో దేశం ఈ మేరకు నిర్ణయించిందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ-ఎన్డీయే కూటమి మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబో తోందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. సదుద్దేశాలు, విధానాల కారణంగా బీజేపీ-ఎన్‌డీఏ ప్రభుత్వా న్ని మూడోసారి ఏర్పాటు చేయా లని దేశం నిర్ణయించు కుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఉత్తరప్రదేశ్‌లోని మిర్జాపూర్ లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఇండియా కూటమి మతపరమైనదిగా, కులపరమైనదిగా దేశం అర్థం చేసుకుందని ప్రధాని మోదీ ఆరోపించారు. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించేందుకుగానూ రాజ్యాంగాన్ని మార్చాలని వారు నిర్ణయించుకున్నారని మోదీ ఆరోపించారు. విపక్షాల కూటమి అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఐదుగురు ప్రధానమంత్రులు ఉంటారని, అలాంటి ప్రధానులు దేశాన్ని బలోపేతం చేయగలరా అని ప్రధాని ప్రశ్నించారు. సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీల నేతలు ఓటు బ్యాంకుకే పరిమితమయ్యారని, అయితే మోదీ మాత్రం దేశంలోని పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు అంకితం అయ్యారని పేర్కొన్నారు. దేశంలో మూడోసారి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమినే అధికారంలోకి వస్తుందని.. దేశ ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని ప్రధాని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ లోని మిర్జాపూర్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో మాట్లాడారు. ఇప్పటివరకు జరిగిన ఆరు దశల ఎన్నికల్లో దేశ ప్రజలు ఎక్కువగా



బీజేపీ వైపే మొగ్గు చూపారని పేర్కొన్నారు. దేశంలో బీజేపీ-ఎన్డీఏ తుఫాన్ వీస్తుందని తెలిపారు.ఇండియా కూటమి కులతత్వం, మతతత్వంతో కూరుకుపోయిందని విమర్శించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు ఉంటారని తెలిపారు. అలాంటి వారు దేశాన్ని బలోపేతం చేయగలరా..? అని ప్రశ్నించారు. సమాజ్ వాద్ పార్టీ, కాంగ్రెస్ ఓటు బ్యాంకుకే పరిమితమయ్యారని ఆరోపించారు. పేదలు, దళితులు, వెనుకబడిన ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్నారని తెలిపారు. బీజేపీ అనుసరించిన విధానాల వల్లనే మూడోసారి కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుందన్నారు.

కప్పులు కడిగి టీలు అందిస్తూ పెరిగా...

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తన బాల్యాన్ని గుర్తుచేసుకున్నారు. చిన్నతనంలో తాను కప్ ప్లేట్లు కడుగుతూ, టీలు అందిస్తూ పెరిగానని చెప్పారు. మోదీకీ, టీకి మధ్య చాలా లోతైన సంబంధం ఉందన్నారు. ఉత్తరప్రదేశ్ లోని మీర్జాపూర్‌లో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడుతూ, సమాజ్‌వాదీ పార్టీకి ఓటు వేసి దానిని వృథా చేసుకోవద్దన్నారు. సుస్థిరమైన ప్రభుత్వానికే ఓటు వేయాలని పిలుపునిచ్చారు.'ఇండియా' కూటమి నేతల గురించి అందరికీ తెలుసునని, వారు మతతత్వ, కులతత్వవాదులని ప్రధాని విమర్శలు గుప్పించారు. ఎప్పుడు వాళ్ల ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కులం ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. యాదవకులంలో ఎందరో పేరున్న వ్యక్తులున్నప్పటికీ తమ కుటుంబ సభ్యులకే అఖిలేష్ టిక్కెట్లు ఇస్తుంటారని ఎద్దేవా చేశారు. "సమాజ్‌వాదీ నేతలు పట్టుబడిన టెర్రరిస్టులను కూడా విడిచిపెట్టేస్తారు. విభేదించిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తుంటారు. ఉత్తరప్రదేశ్, పూర్వాంచల్‌ను మాఫియాకు స్వర్గధామం చేస్తుంటారు. సమాజ్‌వాదీ ప్రభుత్వంలో లైఫ్ కావచ్చు, ల్యాండ్ కావచ్చు.. ఎప్పుడు లాగేసుకుంటారో ఎవరికీ తెలియదు. మాఫియాను ఓటు బ్యాంకుగా వారు చూస్తుంటారు" అని మోదీ విమర్శలు గుప్పించారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని కూడా 'ఇండి' కూటమి ఇప్పుడు తమ లక్ష్యంగా చేసుకుందని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల నుంచి రిజర్వేషన్లను ఊడలాక్కోవాలనుకుంటోందని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఉండరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతోందన్నారు. పోలీస్, పీఏసీలో కూడా ముస్లింలకు 15 శాతం రిజర్వేషన్ ఇస్తామని సమాజ్‌వాదీ పార్టీ ప్రకటించిందని, వారి ఓటు బ్యాంకు కోసమే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను ఊడలాక్కోవాలని అనుకుంటోందని చెప్పారు. పేదలు, దళితులు, వెనుకబడిన తరగతుల వారి కోసం తాము అంకితభావంతో పనిచేస్తామని మోదీ భరోసా ఇచ్చారు.

# 50 రోజుల్లోనే రూ.1100 కోట్ల కుంభకోణం..

మొదటి పేజి తరువాయి

రైతన్నల నుంచి సేకరించిన ధాన్యంపై కన్ను వేసి అవినీతి దందాకు ఈ సర్కార్ తెర తీసిందని ఆయన ఆరోపించారు. సన్న బియ్యం కొనుగోలులో రూ. వెయ్యి కోట్ల కుంభకోణం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ఈ కుంభకోణంలో ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు ఢిల్లీ పెద్దల ప్రమేయం కూడా ఉందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అంటే స్కీమ్‌లు.. కాంగ్రెస్ అంటే స్కామ్‌లని ఆయన అభివర్ణించారు. ఆదివారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. గల్లీమే లూటో ఢిల్లీలో భాటో అన్నదే కాంగ్రెస్ పార్టీ నీతి అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే కుంభకోణాల కుంభమేళ అని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే బి ట్యాక్స్, యూ ట్యాక్స్‌తోపాటు ఆర్ఆర్ ట్యాక్స్ రాజ్యమేలుతుందని గుర్తు చేశారు. అయితే ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. తమ జేబు నింపుకోనే ప్రయత్నం చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేటీఆర్ మండిపడ్డారు. 35 లక్షల ధాన్యం విక్రయం కోసం గ్లోబల్ టెండర్ల పేరుతో మొదటిగా స్కాంకు.. అలాగే 2.20 లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలు ప్రక్రియ ద్వారా రెండో స్కామ్‌కు ఈ ప్రభుత్వం తెర తీసిందన్నారు. మొత్తం రూ. వెయ్యి కోట్ల స్కాం జరిగిందని కేటీఆర్ గుర్తు చేశారు. 2100 క్వింటాలు చొప్పున ధాన్యం కొంటామని మిల్లర్లు అంటున్నా వారికి ఇవ్వకుండా గ్లోబల్ టెండర్ల పేరుతో కుట్రకు స్కెచ్ వేశారన్నారు. ఇక ఈ గ్లోబల్ టెండర్లను.. కేంద్రీయ భండార్, ఎల్జీ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ కంపెనీ, నాకాఫ్ అనే సంస్థలు దక్కించుకున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సంస్థల్లో కేంద్రీయ బండార్‌ను గతంలో తమ ప్రభుత్వం బ్లాక్ లిస్టులో పెట్టిందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. అదీకాక సదరు సంస్థకు నిబంధనల్లో మినహాయింపు ఇచ్చి మరీ బ్లాక్ లిస్టు కంపెనీని టెండర్లలో పాల్గొనేలా చేసిందని విమర్శించారు. ఈ నాలుగు సంస్థలు కేవలం ధాన్యం మాత్రమే సేకరించుకుని వెళ్లాలి.. కానీ మిల్లర్ల వద్ద డబ్బులు తీసుకొని మనీ లాండరింగ్‌కు పాల్పడుతున్నాయని కేటీఆర్ విమర్శించారు. ఇక గత ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ చేసిన సంస్థకు ఎందుకు అనుమతి ఇచ్చిందో.. ఈ రేవంత్ రెడ్డి సర్కార్ చెప్పాలని డిమాండ్ చేశారు. అందులో రూ. వందల కోట్లు మీకు ముట్టిన విషయంపై కూడా రాష్ట్ర ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అవసరాల కోసం సేకరించాల్సిన 2.20 లక్షల సన్న బియ్యం కొనుగోలులో రూ.300 కోట్లు అవినీతికి తెర లేపిందన్నారు. రాష్ట్రంలో రూ.35 రూపాయలకు కొత్త సన్నబియ్యం అందుబాటులో ఉంటే ఈ ప్రభుత్వం రూ.57 రూపాయలకు కిలో చొప్పున కొంటుందని చెప్పారు. ఇక సన్న బియ్యం కొనుగోలుకు కూడా గ్లోబల్ టెండర్ అనే కుట్రకు లేపిందన్నారు. ధాన్యం సేకరణలో కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టిన అవే నాలుగు కంపెనీలకు బియ్యం కొనుగోలును సైతం అవే సంస్థలకు కట్టబెట్టిందని పేర్కొన్నారు. నాలుగు సంస్థలు దాదాపు ఒకే ధరకు టెండర్ వేశాయంటే... ఇది రింగు కాక మరేమిటని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ ఈ సందర్భంగా సూటిగా ప్రశ్నించారు. ఈ రెండింటిలో మొత్తం రూ.1,100 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రేవంత్ రెడ్డి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని ఆరోపించారు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఆదేశాలు అనుమతి లేకుండా ఏమీ జరగదనే విషయం అందరికీ తెలుసునని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మొత్తం స్కామ్‌లో బిజెపి పాత్ర కూడా ఉందని కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరిగే ధాన్యం సేకరణ, కనీస మద్దతు ధర అమలు, బియ్యం సేకరణ తదితర అంశాలన్నీ కేంద్ర ప్రభుత్వ సంస్థ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధీనంలో జరుగుతాయన్నారు. అయితే ఈ అంశంలో అవినీతి జరిగిందంటూ బిజెపి శాసనసభా పక్ష నేత స్వయంగా చెబుతున్నారన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి దాకా స్పందించ లేదన్నారు. దీనిని ఏమనుకోవాలని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంలో పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగిన కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. ఈ రెండు టెండర్ల వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని కేటీఆర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించాలన్నారు. ఇక వ్యవహారంలో కేంద్రం, ఎఫ్‌సీఐ, రేవంత్ సర్కార్ స్పందించకుంటే.. ఈ వ్యవహారాన్ని వదిలిపెట్టమన్నారు. న్యాయపరంగా కేసులు వేసి దోషులను ప్రజల ముందు నిలబెడతామన్నారు. ఈ కుంభకోణాలకు సంబంధించిన ఆధారాలతో.. వీళ్ళందరిని కోర్టుతోపాటు ప్రజా కోర్టులోనూ ఎండగడ తామమని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఇండియా కూటమి గెలిస్తే ప్రధాని ఎవరంటే...

ఢిల్లీ : కేంద్రంలో విపక్షాల కూటమి మెజారిటీ సీట్లను గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ప్రధాని సీటు ఎవరిని వరిస్తుందనే విషయంపై కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈమేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇండియా కూటమికి మెజారిటీ వస్తే ప్రధానిగా ఎవరు ఉండాలనేది నేతలంతా కలిసి నిర్ణయిస్తారని చెప్పారు. ప్రధాని ఎవరనేది 'కౌన్ బనేగా కరోడ్ పతి' లాంటి ప్రశ్న అని ఖర్గే చెప్పారు. ప్రధాని సీటు ఎవరిని వరిస్తుందో ఇప్పుడే చెప్పలేమన్నారు. అందరికీ నచ్చిన వ్యక్తిని ప్రధానిని చేస్తామని అనుకున్నా కూడా ఒక్కొక్కసారి అనుకున్నది జరగకపోవచ్చని తెలిపారు. ఇందుకు ఉదాహరణగా 2004 నాటి పరిస్థితిని ఖర్గే గుర్తు చేశారు. అప్పట్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయెన్స్ (యూపీఏ) కూటమికి మెజారిటీ వచ్చినా, కూటమిలోని పార్టీల నేతలంతా సోనియా గాంధీని ప్రధానిని చేద్దామని అనుకున్నా అది జరగలేదని చెప్పారు. నేతలంతా కోరినా కూడా ప్రధాని పదవి చేపట్టేందుకు సోనియా గాంధీ నిరాకరించారని తెలిపారు. అనూహ్యంగా మన్మోహన్ సింగ్ ప్రధాని పదవి చేపట్టి, పదేళ్ల పాటు విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపించారని గుర్తుచేశారు. ఇండియా కూటమి తరపున ప్రధాని పదవి ఎవరు చేపడతారనేది ఇప్పుడే చెప్పలేమని ఖర్గే పరోక్షంగా పేర్కొన్నారు. ఈ విషయంలో బీజేపీ నేతల విమర్శలను ప్రస్తావిస్తూ.. కొన్నికొన్నిసార్లు తెలివైన వాళ్లు కూడా చరిత్రను మరిచిపోతారని చెప్పారు. 2014 ఎన్నికల సందర్భంగా బీజేపీ నేతలు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ద్రవ్యోల్బణం నియంత్రిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేస్తూ.. పదేళ్ల పాలన తర్వాత చూస్తే ఆ రెండు హామీలు అమలు చేసిన దాఖలాలు కనిపించవని చెప్పారు. అయినా ఈ విషయం చాలామంది గుర్తించడంలేదని అన్నారు. ప్రకృతి విలయంతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమైనప్పుడు ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రాలేదని ఆరోపించారు. అయితే, హిమాచల్ ప్రభుత్వంలో కాస్త ఒడిదుడుకులు ఏర్పడగానే ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు బీజేపీ వెంటనే అప్రమత్తమై అధికారం చేజిక్కించుకునేందుకు విశ్వ ప్రయత్నం చేసిందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆరోపించారు.

# రాజ్‌కోట్ ప్రమాదంలో విస్తుగొల్పే విషయాలు... ఒకటే ఎమర్జెన్సీ ఎగ్జిట్, ఎన్వోసీ లేనేలేదు

మొదటి పేజి తరువాయి

ఈ ఘటనలో విస్తుగొల్పే విషయాలు బయటపడుతున్నాయి. గేమింగ్ జోన్ కు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ కూడా లేదని అగ్నిమాపక అధికారులు తెలిపారు. పైగా ఆ జోన్ కు రాకపోకలకు ఒకే దారి ఉందని చెప్పారు. ప్రమాదం జరిగిన విషయాన్ని గుర్తించి ప్రజలు పెద్ద సంఖ్యలో ఎగ్జిట్ నుంచి బయట పడాలని చూశారు.అప్పటికే ఎగ్జిట్ మూసుకుపోవడంతో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయినట్లు వివరించారు. ఘటనకు కారకులైన గేమింగ్ జోన్ ఓనర్, మేనేజర్ సహా ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. అగ్నిప్రమాదంలో మృతుల శరీరాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. కాగా బాధితుల బంధువుల నుంచి గుర్తింపు కోసం డీఎన్ఏ సేకరించారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఘటనాస్థలిని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని మోదీ సీఎంతో ఫోన్లో మాట్లాడారు. చనిపోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వంరూ.4 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున పరిహారం ప్రకటించింది.

షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణమా?

టీఆర్పీ అని పిలిచే గేమింగ్ జోన్ కేవలం రూ.99 టిక్కెట్‌లతో వారాంతపు తగ్గింపు ఆఫర్‌ని ప్రకటించింది. దీంతో సందర్శకుల తాకిడి పెరిగింది. ఈ క్రమంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అయితే విచారణ తరువాత మాత్రమే కచ్చితమైన కారణం తెలుస్తుందని చెబుతున్నారు. అగ్నిప్రమాదం నేపథ్యంలో గుజరాత్‌లోని అన్ని గేమ్ జోన్‌లను తనిఖీ చేయాలని, ఫైర్ డిపార్ట్‌మెంట్ అనుమతి లేకుండా నడుస్తున్న వాటిని మూసివేయాలని డీజీపీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీల అగ్నిమాపక అధికారులతో సమన్వయంగా ఈ ప్రక్రియ చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. ఘటనపై దర్యాప్తు చేసేందుకు గుజరాత్ ప్రభుత్వం ఐదుగురు సభ్యుల స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)ను ఏర్పాటు చేసింది. దీనికి అదనపు డీజీపీ సుభాష్ త్రివేది నాయకత్వం వహిస్తున్నారు. ఈ బృందం ఘటనపై విచారణ జరిపి 72 గంటల్లో రిపోర్టును ఇవ్వాల్సి ఉంది.

# ఒక కంటికి కాటుక పూసి, మరో కంట్లో కారం పెడుతున్నారు

మొదటి పేజి తరువాయి




టీడీపీకి అనుకూలంగా ప్రవర్తిస్తూ వైసీపీ నాయకులను వేధిస్తున్నారంటూ పోలీసు ఉన్నతాధికారులపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా పల్నాడు, అనంతపురం, చిత్తూరు ప్రాంతాల్లో పోలీసుల తీరు తీవ్ర ఆక్షేపణీయమని అన్నారు. ఆయా జిల్లాల్లో టీడీపీని నామరూపాల్లేకుండా చేసి వైసీపీని బలోపేతం చేసిన నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని పేర్ని నాని ఆరోపించారు. ఒక కంటికి కాటుక పెట్టి, మరో కంట్లో కారం కొట్టినట్లు పోలీసులు ప్రవర్తిస్తున్నారని చెప్పారు. పోలింగ్ రోజు హింస జరుగుతుందని ముందే తెలిసినా స్పందించని పోలీసులు.. తీరా హింస జరిగాక వైసీపీ నాయకులపై కేసులు పెట్టారని ఆరోపించారు. టీడీపీ, వైసీపీ నేతలు, కార్యకర్తలపై ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ కేవలం వైసీపీ కార్యకర్తలను మాత్రమే వేటాడుతున్నారని చెప్పారు. నరసరావుపేటలో వైసీపీ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశారని చెప్పారు. ఆయన ఎంత సౌమ్యుడో పార్టీ కార్యకర్తలకే కాదు ప్రజలకు కూడా తెలుసని వివరించారు. అలాంటి వ్యక్తి మీద హత్యాయత్నం కేసు పెట్టిన పోలీసులు.. ఆ నియోజకవర్గంలో ఆయన ప్రత్యర్థి, టీడీపీ అభ్యర్థి అరవింద్ బాబు నివాసంలో బాంబులు దొరికినా కూడా కేసు పెట్టలేదంటూ పోలీసులపై పేర్ని నాని మండిపడ్డారు. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దొరకకపోవడంతో ఆయన మామగారిపై హత్యాయత్నం జరిగినా పోలీసులు స్పందించలేదన్నారు. అధికార యంత్రాంగం ముద్దాయిలను వదిలివేస్తూ ముద్దాయిలు కాని వారిని వెంటాడి వేటాడుతోందని పేర్ని నాని విమర్శించారు.

# ఘనంగా నేషనల్ పైలెట్ "డే".

హాజరైన ములుగు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు వినయ్.



ఏటూరునాగారం(ములుగు) **(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: నేషనల్ పైలెట్ డే వేడుకలు 108 సిబ్బంది ఘనంగా నిర్వహించడం జరిగింది. ములుగు అత్యవసర సేవల కార్యనిర్వాహన శాఖ అధికారి కార్యాలయం జరిగిన ఈ వేడుకలను 108 జిల్లా మేనేజర్ గోలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా హాజరైన ములుగు జిల్లా ఆసుపత్రి వైద్యులు వినయ్ కట్ చేసి పైలెట్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం కార్యక్రమానుద్దేశించి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలు వివిధ రకాల ప్రమాదాలకు, విపత్తులకు గురైనప్పుడు ప్రజల ప్రాణాలను రక్షించడంలో 108 పైలెట్స్ ప్రాణదాతలు వివరిస్తున్న తీరు అభినందనీయమన్నారు. అత్యవసర సేవలను భాగంగా వారి కుటుంబాలలో అనేక కష్టనష్టాలు ఉన్నప్పటికీ ప్రతి ధర్మం కోసం ప్రజాసేవకు పాటుపడుతున్నారు అంటూ 108 పైలెట్స్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మేనేజర్ జీ. చంద్ర శేఖర్ రెడ్డి తో పాటు108 సిబ్బంది, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : వరంగల్ - ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు సంబంధించి కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం ( డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ) ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదివారం పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను మరియు పంపిణీ కేంద్రంలో ఏర్పాటులను పరిశీలించిన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పక్కగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా లేదా అన్నది సరిచూసుకోవాలని తెలిపారు. పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది, పరికరాలు పోలింగ్ కేంద్రాల వద్దకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను, వాటికి అమర్చిన ట్రాకింగ్ పరికరాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాల వద్దకు సిబ్బందిని చేరుకునేలాగా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. వర్ష సూచనలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించాడు. బ్యాలెట్ పెట్టెలా రవాణాకు పటిష్టమైన భద్రత కల్పించాలని తెలిపారు. రేపు పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్ కూడా ఇక్కడే ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 252 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, సోమవారం జరిగే శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ లో 100% ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య,కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, డిప్యూటీ తహసిల్దార్ అంజద్ పాషా,ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, రంగా ప్రసాద్, ఎన్ ఐ సి సుశీల్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## దారి పై పారుతున్న మురుగునీరు



తిరుమలగిరి**(గౌతమ్ న్యూస్ ):** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిస్థితి ఆదాయం పుల్లు అభివృద్ధి నిల్లు అన్నట్లుంది. తిరుమలగిరి గ్రామపంచాయతి నుండి మున్సిపాలిటీ గా ఏర్పడి ఐదు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదు. తిరుమలగిరి మున్సిపల్ పదో వార్డ్, పదిహేన వ వార్డుల లో మురుగునిటీ కాల్వలు లేక మురుగు నీరు బజార్ ల వెంట పోతున్న పరిస్థితి. అక్కడక్కడ గుంతలలో నీరు నిలుస్తున్నది చూడవచ్చును. కనీసం ఉన్న కాలువలనైనా చెత్త శుభ్రం చెయ్యాలని స్థానికులు కోరుతున్నారు. ఎంఆర్ఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న బుడిగజంగాల కాలనీ నల్ల బిల్లులు కట్టిన ఇప్పటివరకు అక్కడ నల్లాలు లేవు, సిసి రోడ్లు లేవు, సుందరయ్య కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ లేదు అనేక కాలనీలలో పేదలు నివసిస్తున్న కాడ కనీస మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు అనేకం. తిరుమలగిరి మున్సిపాలిటీ గా ఏర్పడడం వల్ల సుమారు రెండువేల మంది జాతీయ ఉపాధి హామీ పని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామపంచాయతీలు ఉండగా అనేకమంది పేదలు గ్రామీణ ఉపాధి హామీ పనికి పోయి కూలి డబ్బులతో పూటగడుపుకునేవారు. మున్సిపల్ గా ఏర్పడడం వల్ల నల్లా బిల్లులు, ఇంటి పన్నులు, కరెంటు బిల్లులు, నిర్మాణ పనుల పన్నులు పెరిగి పేదలపై భారాలు మోపుతున్నారే తప్ప పేదలకు ఒరిగింది మాత్రం శూన్యం. అధికారులు చొరవ తీసుకొని పారాశుద్ధ్య పనులు చేయాలని, డ్రైనేజీ కాలువలు ఉన్నచోట దోమలు, ఈగలు పెరగకుండా మందులు స్ప్రే చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## సింగరేణిలో ఫిట్టర్,ఎలక్ట్రిషన్ ఉద్యోగాలను ఐటిఐ అప్రెంటిస్ చేసిన వారితోనే ఉద్యోగాలు భర్తీ చేయాలి

తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థి యువజన సంఘం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : సింగరేణిలో ఫిట్టర్ ఎలక్ట్రిషన్ ఉద్యోగాలను ఓన్లీ ఐటిఐ చేసి అప్రెంటిస్ చేసిన వారితోనే ఉద్యోగాలు భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఈ విధానం ఉందని దీనిని సింగరేణిలో కూడా అమలు చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు నిరుద్యోగులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో రైల్వే మరియు తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగానికి తగ్గ క్వాలిఫికేషన్ ఉన్నవారు మాత్రమే అప్లై చేయాలని ఉన్నత చదువులు చదివి కిందిస్థాయి ఉద్యోగాలు చేస్తామంటే అనర్హులుగా ప్రకటిస్తున్నారని ఓన్లీ ఐటిఐ చేసి అప్రెంటిస్ చేసిన వాళ్ళు మాత్రమే ఎలక్ట్రిషన్ ఫిట్టర్ పోస్టులకు అర్హులని నోటిఫికేషన్లో ఖచ్చితంగా మెన్షన్ చేస్తున్నారని అలా సింగరేణి ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ లో మెన్షన్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఒకవేళ వాళ్లు ఉన్నత చదువులు చదివి సర్టిఫికెట్లు పెట్టకపోయినా భవిష్యత్తులో సింగరేణి అలాంటి అభ్యర్థులపై చర్యలు ఉంటాయని ముందే నోటిఫికేషన్లో తెలియపరచాలన్నారు.

# భూముల ధరలు పెరగడమే హత్యలకు కారణమా

## ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధిలో కొల్లాపూర్!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా. రోజు రోజుకు కొల్లాపూర్ నియోజక వర్గం అంచలంచెలుగా అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్న తరుణంలో భూముల ధరలకు రెక్కలు పెరగడం ఆర్థికంగా రాజకీయంగా ప్రతి ఒక్కరూ చైతన్యం కావడం ప్రతి గ్రామంలో ఎక్కడ చూసినా రాజకీయ నాయకులుగా చలామణి



అవుతూ కొంతమంది టిఆర్ఎస్ పార్టీ మరి కొంతమంది బీజేపీ పార్టీ మరికొంత మంది అధికార కాంగ్రెస్ పార్టీలో నువ్వా నేనా అనే రీతిలో రాజకీయాల కొనసాగిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు అక్రమ భూ దందాలు, అక్రమ భూముల పట్టాలు, అక్రమ సంబంధాలు తో పాటు ఇతర వ్యాపారాలు పేరుతోన రాజకీయ నాయకులు ఆయా పార్టీల నాయకుల పేరు చెప్పుకొని చివరకు హత్యలు వరకు దారి తీస్తున్నాయని పలువురు అంటున్నారు, ఎక్కడ చూసినా రోడ్ల పైన ఫైనాన్స్ లో కార్లు కొనుగోలు చేసి విచ్చలవిడిగా ధాబాలలో హెూటలలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలను చేస్తూ సెటిల్మెంట్ పంచాయతీలు పరిష్కరించడం చట్టాలను చేతుల్లోకి తీసుకొని నాగర్ కర్నూల్ నుంచి కొల్లాపూర్ వరకు ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ మాఫియా రాజకీయ ముసుగులో కార్యకలాపాలు చేపడుతున్నట్టు విమర్శలు వస్తున్నాయి, ఈ విషయం పట్ల పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లనే చివరకు శాంతి భద్రత లోపించి హత్యలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు, దర్జాగా జాతీయ రహదారి రోడ్డుపై ఈతంగం జరుగుతున్నప్పటికీ పోలీసులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు, గత కొన్ని సంవత్సరాల నుంచి కొల్లాపూర్ నియోజక వర్గం రాష్ట్రంలోనే అభివృద్ధిలో నెంబర్ వన్ గా ఉండడానికి ప్రధాన కారణం కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం సమీపంలో నార్లాపూర్ కోతి గుండు, శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు కృష్ణా జలాలు తరలిపోతున్నాయి, శ్రీశైలం బ్యాక్ వాటర్ కొల్లాపూర్ పట్టణానికి కేవలం సమీప దూరంలో పారుతున్న గలగల కృష్ణమ్మ నీటిని పాలమూరు రంగారెడ్డి భారీ ఎత్తుపోతల పథకం తోపాటు మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు త్రాగునీరు ఇక్కడ నుంచి తరలిస్తూ పైప్ లైన్ ల ద్వారా ఓపెన్ కెనాల్ ద్వారా గ్రావిటీ రిజి



కెనాల్ ద్వారా కొల్లాపూర్ నియోజక వర్గంలోని అనేక గ్రామాల మీదుగా ఈ పనులు చేపట్టడం జరిగింది, ఈ బహుత్తరమైన పనుల వల్ల కొల్లాపూర్ ప్రాంతంలోని రైతుల వ్యవసాయ భూములకు ధరలు ఆకాశాన్ని అంటే విధంగా రెక్కలు వచ్చాయి, రైతుల వ్యవసాయ భూముల నుంచి కృష్ణా జలాలు తరలిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం భూ సేకరణ కింద రైతులకు లక్షల రూపాయల ఆర్థిక సహాయం




అందించడం మరికొంతమంది రైతుల భూములకు ధరలు పెరగడం ప్రధాన కారణం, భూముల ధరలు పెరగడం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది, అంతేకాక తాగునీరు సాగునీటి ప్రాజెక్టుల తో పాటు ఎల్లూరు రిజర్వాయర్, సింగోటం శ్రీవారి సముద్రం రిజర్వాయర్, జొన్నల బొగుడ రిజర్వాయర్లను నిర్మించి వ్యవసాయానికి సాగునీరు అందించడం ఎక్కడ చూసినా వ్యవసాయ పొలాలు పచ్చని పైర్లతో కళకళలాడుతున్నాయి, సాగునీటి ప్రాజెక్టుల తో పాటు ఇటీవల భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ కల్వకుర్తి వయా నాగర్ కర్నూల్ కొల్లాపూర్, నుంచి నంద్యాల వరకు 167 వ జాతీయ రహదారి నిర్మాణం పనుల కోసం 1700 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి జాతీయ రహదారి నిర్మాణం పనులను చకచకా వేగంగా చేపట్టడం వల్ల రోడ్డుకు ఇరువైపులా భూముల ధరలకు రెక్కలు వచ్చాయి, జాతీయ రహదారి నిర్మాణంతో పాటు సోమశిల సిద్దేశ్వర కృష్ణానది పై తీగల బ్రిడ్జి వంతెన నిర్మాణాన్ని మూడు కిలోమీటర్ల పొడవునా 600 కోట్ల రూపాయలతో చేపట్టి ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల మీదుగా హైదరాబాద్ వరకు రాకపోకలు కొనసాగే గొప్ప కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు , దీని వల్ల కూడా కొల్లాపూర్ ప్రాంతంలో ఎక్కడ చూసినా రైతులు ప్రజలు ఆర్థికంగా కోటీశ్వరులు అయ్యారు, ఇదే అదునుగా భావించి కొంతమంది రాజకీయ అవతారంలో కత్తర్ సుఖాలు ధరించి రెవెన్యూ కార్యాలయంలో భూములను అక్రమ పట్టాలు చేయించి ఒకరి భూమి మరొకరు పేరు మీద మార్పిడి చేయడం డబ్బులు దండుకోవడం వంటి సంఘటనలు ఈ ప్రాంతంలో కోకొల్లలుగా ఉన్నాయి, గత టిఆర్ఎస్ ప్రభుత్వ కంటే ముందు నుంచి ఈ పతంగం కొనసాగినప్పటికీ ఎవ్వరు కూడా పట్టించుకోలేదు, అందుకే ఈ మధ్యకాలంలో వ్యక్తిగత కారణాల చేత హత్యలకు గురైనప్పటికీ రాజకీయ రంగు పూసి రాజకీయాలు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, పరోక్షంగా మంత్రులు ఎమ్మెల్యేలు మద్దతు ప్రకటించడం వల్లనే అరాచకాలు పెరుగుతున్నాయని విమర్శలు వస్తున్నాయి, ఇప్పటికైనా కొల్లాపూర్ ప్రాంతాన్ని శాసిస్తున్న మంత్రితో పాటు మాజీ ఎమ్మెల్యే కూడా రాజకీయాలకు అతీతంగా దుర్మార్గమైన పనులను అరికట్టాలని తప్పుడు పనులు చేసే నాయకులకు మద్దతు తెలుపకుండా వ్యతిరేకించాలని ప్రజలు కోరుతున్నారు, ఒకనాడు చరిత్ర చూస్తే ఎక్కడ చూసినా గ్రామాలలో వలసలు నిర్మానుషంగా పల్లె సీమలు కరువు కాటకాలు తో ప్రజలు



తినడానికి తిండి లేని రోజులు ఉన్నాయి, కానీ ఈ మధ్యకాలంలో పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలు అన్ని రంగాల్లో చైతన్యమయ్యారు, ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పటికీ డబ్బు అహంకారంతో రాజకీయ పలుకుబడితో ఇష్టారాజంగా ప్రవర్తిస్తున్నారని విమర్శలు కూడా ఉన్నాయి, ఇప్పటికైనా పోలీసులు రాజకీయ నాయకుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని దౌర్జన్యంగా పంచాయతీలు పరిష్కరించే నాయకులను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు, పోలీసులు పట్టించుకోకపోతే కొల్లాపూర్ నియోజక వర్గంలో ఇలాంటి సంఘటనలు హత్యలు అత్యాచారాలు దోపిడీలు జరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ విషయం పైన వనపర్తి డి.ఎస్.పి వెంకటేశ్వరరావు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని చిన్నంబాయి, వీపనగండ్ల, పాన్గల్ మండలాల పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిసింది, అదేవిధంగా ప్రధాన రహదారి 167 వ జాతీయ రహదారి చుట్టుపక్కల పెద్దకొత్తపల్లి నుంచి కొల్లాపూర్ వరకు నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక దృష్టి పెట్టినట్టు కూడా తెలిసింది, నేరాలు చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని డిఎస్పి ఈ సందర్భంగా హెచ్చరించారు,

# ఒకపక్క ఎండలు మరోపక్క తుఫాన్ హెచ్చరికలు!!

## మెల్లిగా కదులుతున్న నైరుతి రోహిణి కార్తీ ప్రారంభం!! వర్షం కోసం రైతుల ఎదురుచూపు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం వల్ల రాబోయే 24 గంటల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్కడక్కడ మోస్తరితో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చెప్పినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎండలు దంచి కొడుతున్నాయి, ప్రతి సంవత్సరం జూన్ 20 వరకు నైరుతి మొఖం చూపకపోవడం అప్పటివరకు ఎండల తీవ్రత అధికంగా ఉన్న సందర్భంలో ఈసారి



నైరుతి జూన్ 10 వరకు రెండు తెలుగు రాష్ట్రాల లో ప్రవేశించే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది, వాతావరణ



శాఖ సూచనల ప్రకారం ప్రస్తుతం 45 డిగ్రీల ఉష్ణోగ్రత లు నమోదయ్యాయి, ఈ సమయంలో బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా ఏర్పడి గంటకు 17 కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా కదులుతున్నాయని రాబోయే 48 గంటల్లో బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం తీవ్ర వైకుంఠంగా మారుతుందని క్రమంగా బలపడి తుఫాన్ గా మారే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది,ఎండలకు తీవ్రత ఇప్పటికీ అధికంగా ఉన్నప్పటికీ వాతావరణ శాఖ చల్లటి తీపి కబురు చెప్పింది, అయినా రోహిణి కార్తిలో ఎండలు రోకన్లు పగలగొట్టే విధంగా ఉంటాయని శాస్త్రియాలు పురాణాల ప్రకారం ఈ కార్తిలో ఎండలు భగభగ మండిపోతాయని తెలిసినప్పటికీ ఒకపక్క వాతావరణ శాఖ మాత్రం బంగాళాఖాతంలో ఏర్పడ్డ వైకుంతం బలపడి మోసరు నుంచి భారీ వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయని ప్రకటించింది, వాతావరణ శాఖ లెక్కలు పక్కన పెట్టినప్పటికీ ఎండాకాలం మరో 20 రోజులపాటు తీవ్ర ఎండలు ఉండక తప్పదని నిపుణులు శాస్త్రవేత్తలు అంటున్నారు, గతంలో కంటే ఈసారి నైరుతి రుతుపవనాలు ముందుగానే తెలుగు రాష్ట్రాలలో ప్రవేశిస్తాయని చెప్పవచ్చు, ఈ రోహిణి కార్తిలో వర్షాల ఆగమనం చెందుతే రైతులు తమ తమ వ్యవసాయ పొలాలలో విత్తనాలు వేసుకున్న సమయం ఆసన్నమైంది, ఈ కార్తిలో రైతులు విత్తనాలు వేయడానికి తమ తమ వ్యవసాయ పొలాలను దుక్కు దున్ని వర్షం కోసం ఎదురుచూస్తున్నారు, ఈ సమయంలో ప్రభుత్వం తక్షణమే రైతులకు రైతు భరోసా కింద ఎకరాకు 7500 రూపాయలను వెంటనే చెల్లించాలని పెట్టుబడి సహాయం లేక రైతులు వడ్డీ వ్యాపారాలను ఆశ్రయిస్తున్నారని దీనివల్ల రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోకుండా ప్రభుత్వం ముందే జాగ్రత్త వహించాలని వెంటనే పంట రుణాలతో పాటు రెండు లక్షల రుణమాఫీ ని కూడా తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు, ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో ప్రభుత్వం ఏ క్షణంలోనైనా వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ పేర్కొంటున్న సందర్భంగా ప్రభుత్వం అందుకు ముందు జాగ్రత్తగా యుద్ధ ప్రాతిపదికన రైతాంగ సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు,

# ఇంటిముందు కంచి వేసి గృహానిర్బంధం చేసిన

## కొంగర గిద్ద ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సబ్-ఇన్స్పెక్టర్ అధికారం చేతిలో ఉంది కదా అని చెప్పి గ్రామాలలో అరాచకాలు

## మా అన్నయ్య పోలీస్ ఎస్.ఐ ఏం చేసుకుంటారో చేసుకోండి



మానుకోట జిల్లా గూడూరు**(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, కొంగిరిగిద్ద గ్రామం వాస్తువులు కూరపాటి రజిత భర్త కూరపాటి శ్రీనివాస్, వీరు గత 30 సంవత్సరాలుగా కొంగరిగిద్ద అనే గ్రామంలో నివసిస్తున్నారు. 20 సంవత్సరాల క్రితం ఒకరి దగ్గర ఇంటి స్థలం కొనుక్కొని ఇల్లు కట్టుకున్నారు. దక్షిణ దిక్కు ఆంజనేయస్వామి దేవాలయమునకు రోడ్డు కలదు. కానీ పడమర ఉన్న పెనక అయిలయ్య అనే ప్రైమరీ పాఠశాల కొంగరిగిద్ద గ్రామ ప్రధానోపాధ్యాయులు నా ఇంటి నుండి గూడూరు వెళ్లే రోడ్డు వరకు నేను సొంతంగా కొనుక్కున్న రోడ్డు అని కూరపాటి రజిత కుటుంబాన్ని బెదిరింపులకు పాల్పడుతున్నారు. అట్టి విషయాన్ని కూరపాటి రజిత కుటుంబ సభ్యులు ఇంటి ముందు ధర్నా చేసి మీడియాతో ఇలా వివరించారు. నేను కూరపాటి రజిత మేము ఇంటి జాగా కొనేటప్పుడు దక్షిణ దిక్కున రోడ్డు ఉంది అని ప్రధానోపాధ్యాయులు ఏలయ్య సారు నోటరీ దస్తావేజులో రాశారు. కానీ ఇప్పుడు మాట మార్చి మా కుటుంబ సభ్యులను కొడతామని బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అదే కాకుండా మా ఇంటి తలుపు ముందు కంచే వేసి మమ్మల్ని కొట్టడానికి వస్తున్నారు. మాకు ప్రధాన ఉపాధ్యాయులు, సబ్- ఇన్స్పెక్టర్ ఫ్యామిలీతో ప్రాణ హాని ఉంది. ఈ విషయాన్ని పెద్దమనుషులతో చర్చించగా పెద్దమనుషులు న్యాయమైన పరిష్కారం చూపించారు కానీ దానికి ప్రధానోపాధ్యాయులు ఏలయ్య గారి అన్నయ్య పినక వెంకటరాములు పోలీస్ డిపార్ట్మెంట్ ఖమ్మంలో పని చేయడం వలన, మా అన్న పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని మా కుటుంబ సభ్యుల్ని భయభ్రాంతులకు గురిచేసి గొడ్డలితో కొట్టడానికి పైకి వస్తున్నారు. గ్రామ పెద్ద వీరస్వామి దొర, జంపయ్య పటేల్ మాట్లాడుతూ ఈ రోడ్డు గత 60 సంవత్సరాలుగా దేవస్థానానికి చెందినది. ఈ రోడ్డు ఎవరి సొత్తు కాదు అందరూ నడవవచ్చు. అనే పదిమందిలో తీర్మానం చేసినం. కానీ ప్రధానోపాధ్యాయులు, సబ్ - ఇన్స్పెక్టర్ కుటుంబ సభ్యులు మా మాట ధిక్కరించి పెద్దమనుషులని చూడకుండా, రజిత ఫ్యామిలీని మా కళ్ళ ముందే భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. పై రోడ్డు విషయం తీర్మానం చేసిన పెద్ద మనుషులు కూరపాటి మల్లయ్య, నర్సయ్య, బాబు, సమ్మయ్య, ఎండీ జాఫర్, చింటు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# అకాల వర్షం ఈదురుగాల్లకు ఐదు మంది మృతి



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం కురిసిన అకాల వర్షాలు భారీ ఈదురుగాళ్లకు నాగర్ కర్నూల్ జిల్లాలో ఐదు మంది మృతి చెందారు, వర్షాకాలం ప్రారంభం కంటే ముందే రోహిణి కార్తిలో బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం వాయుగుండం గా బలపడి, గంటకు 40 నుంచి



50 కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురు గాలులు భారీ ఉరుములు మెరుపులు ఆకాశంలో భారీ శబ్దాల వల్ల పిడుగు పడి ఒకరు మృతి చెందగా కోళ్ల షెడ్డు కూలిపోయి నలుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకున్నది, నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ తాడూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ఐ మహేష్ గౌడ్ తెలకపల్లి ఎస్సై జగన్మోహన్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, ఆదివారం ఆకస్మికంగా కురిసిన భారీ ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కాగర్ కర్నూలు జిల్లా తెలకపల్లి మండల కేంద్రం చెందిన లక్ష్మణ్ (12) అనే చిన్న పిల్లవాడు పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందగా, అదే జిల్లా నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామంలో కోళ్ల షెడ్డు గోడ కూలిపోయి రేకుల కింద నలుగురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు బలి కొన్నారని తెలిపారు, ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నామని మృతులను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు,

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో రైస్ బ్యాగ్ చాలెంజ్ 105 లో భాగంగా 50కేజీల రైస్ పంపిణీ కార్యక్రమం




వరంగల్(**గౌతమ్ న్యూస్** ): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన చింతి రెడ్డి మహేందర్ రెడ్డి - రాధ దంపతుల కుమారుడు " చింతి రెడ్డి సుమంత్ రెడ్డి " పుట్టినరోజు సందర్భంగా వీనస్ ఎంటర్ప్రైజెస్ వెంకటరమణ రెడ్డి సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు రైస్ బ్యాగ్ చాలెంజ్ - 105 లో భాగంగా 50కేజీల రైస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందులు వికృత ఆహారపు అలవాట్లే అనేక వ్యాధులకు ప్రధాన కారణం

### డాక్టర్ కె.వై. రాంచందర్ రావుకి



ఖమ్మం(**గౌతమ్ న్యూస్** ): నేటి మానవులే కాకుండా సమస్త జీవరాసికి పురుగు మందుల అవశేషాలు గల ఆహారముతో పాటు , ఆధునిక ఆహరపు అలవాట్లే అనేక వ్యాధులకు కారణమని, విషపు ఆహారపు అలవాట్లకు లోను కాకుండా చక్కని జీవన శైలి అలవర్చుకుంటే సమయం, వృధా ఖర్చులు ఆదాఅగును అని ప్రకృతి జీవన విధానం డాక్టర్ కె.వై. రామచందర్ రావు తెలిపారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నందు గల గ్రంథాలయంలో జరిగిన ప్రకృతి వైద్యం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కె.వై.రామచందర్ రావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ప్రతిరోజూ తమ శరీరాన్ని శ్రమింప జేసీ, తగిన నీరు తీసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించు. కోవాలని కోరారు. పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు అధ్యక్షతన గ్రంధాలయం భవనంలో ఆదివారం ఉదయం జరిగిన ప్రకృతి ఆరోగ్య అవగాహనా కార్యక్రమం లో నెలకొండపల్లి లోని సిద్దార్థ యోగ విద్యాలయ వైద్యులు డాక్టర్ కె.వై. రాంచందర్ రావు ఆరోగ్య అంశాలపై విషయాలు తెలియజేశారు. ఆరోగ్యం కాపాడుకోవాలంటే అనేక మార్గాలు ఉన్నాయని కలుషిత ఆహార



పదార్థాలకు అందరూ దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరు ఆరోగ్య కాపాడుకోవాలని, విషపూరితమైన పదార్థాలు తీసుకోవద్దని ఆరోగ్యం కాపాడుకోవాలంటే ఖచ్చితంగా నియమాలు పాటించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమం లో వాకర్స్ కమిటీ నిర్వాహకులు కొండమీద వెంకట్, మంద వెంకటేశ్వర్లు,పిల్లి సుదర్శన్, వి. జ్యోతి,మచ్చ లక్ష్మి, మాధవి,తాల్లూరి వేణు, విజయ్ కుమార్, వెంకట్ బాబు, నాగన్న లు తొడ్పాటు అందించారు..

## 'రెమాల్' తుఫాను సన్నద్ధతపై మోదీ సమీక్ష




న్యూఢిల్లీ: రెమాల్ తుఫాను మరింత తీవ్రం రూపం దాల్చి ఆదివారం రాత్రి బంగ్లాదేశ్, పశ్చిమబెంగాల్ తీర ప్రాంతాలను తాకనుండటంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అత్యవసర సమీక్ష జరిపారు. తుఫాను తీవ్రతను తట్టుకునేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లపై ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. ప్రాణనష్టం జరక్కుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్, నేవీ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కాగా, 'రెమాల్' తీరానికి చేరుకోగానే గంటకు 110-120 కిలోమీటర్ల వేగంగా గాలులు వీస్తాయని, వీటి వేగం గంటకు 135 కిలోమీటర్ల వరకూ ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. పశ్చిమబెంగాల్‌లో కోస్తా జిల్లాలో అత్యంత భారీగానూ, కోల్‌కతా పరిసర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. కాగా, ముందస్తు ఏర్పాట్లలో భాగంగా పశ్చిమబెంగాల్‌లోని హస్నాబాద్ గ్రామంలో ఎన్డీఆర్ఎఫ్ టీమ్‌ను మోహరించారు. కోల్‌కతా విమానాశ్రయం నుంచి 394 విమాన సర్వీసులను 21 గంటల పాటు సస్పెండ్ చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.. జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబుబాబాద్(**గౌతమ్ న్యూస్** ): నల్గొండ ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజక వర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మే -27 న నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు కొనసాగుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని పట్టభద్రుల ఓటర్లు వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలా ఓటు వేయాలనే సమాచారాన్ని తెలిపే బ్యానర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేకమైన పెన్నును ఉపయోగించి ఓటు వేయవలసిందిగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు కలవని ప్రతి ఒక్క పట్టభద్రుల ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ఓటు వేయవలసిందిగా పట్టభద్రుల ఓటర్లకు సూచించారు. ఆదివారం రోజు ఫాతిమా హైస్కూల్ మహబూబాబాద్ నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు లోకల్ బాడీ, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ ల పర్యవేక్షణలో పోలింగ్ బ్యాలెట్ బాక్స్ లను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని అన్నారు.






జిల్లాలో 18 మండల కేంద్రాలలో 36 పోలింగ్ కేంద్రాలకు డివిజన్ కేంద్రాలైన మహబూబాబాద్ లోని ఫాతిమా హైస్కూల్, తొర్రూరు లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా పోలింగ్ కేంద్రాలకు పంపిణీ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి అని కలెక్టర్ అన్నారు. 8 రూట్లలో 8 మంది సెక్టోరియల్ అధికారులను నియమించడం జరిగిందని,39 మంది ప్రిసైడింగ్ అధికారులు , ఏపీవోలు, ఓపిఓలు 137 మంది పోలింగ్ అధికారులు,40 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగింది. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా పోలింగ్ స్టేషన్లు వారీగా పోలింగు మెటీరియల్స్ తో సహ పోలింగ్ బ్యాలెట్ బాక్సులను పోలీస్ బందోబస్తు తో పోలింగ్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో మొత్తం ఓటర్లు 34,933 కాగా అందులో 22,948 పురుషులుగాను 11 985 స్త్రీలుగా ఉన్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అలివేలు,మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి,మరియు పోలింగ్ అధికారులు సిబ్బందితోపాటు రెవెన్యూ యంత్రాంగం ఉన్నారు.

# ఆరో విడతలో 61.11 శాతం

## ఆరు రాష్ట్రాలు, రెండో యూటీల్లోని 58 లోక్‌సభ స్థానాల్లో ముగిసిన పోలింగ్ జూన్ 1న తుది విడతలో 57 స్థానాలకు పోలింగ్, 4న ఫలితాల వెల్లడి




న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శనివారం ఆరో విడతలో 58 లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కడపటి సమాచారం అందేసరికి 61.11 శాతం పోలింగ్ నమోదైంది. పశ్చిమబెంగాల్లో అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు, ఢిల్లీలో ఒకట్రెండుచోట్ల ఈవీఎంలు మొరాయించడం మినహా పోలింగ్ సజావుగా సాగింది. ఈ విడతలో కూడా బెంగాల్లోనే అత్యధికంగా 79.40 శాతం పోలింగ్ నమోదైంది. జార?ండ్‌లో 63.76 శాతం, ఒడిశాలో 69.32, హరియాణాలో 60.06, ఢిల్లీలో 57.67, బిహార్లో 55.24, యూపీలో 54.03 శాతం పోలింగ్ జరిగింది. జమ్మూకశ్మీర్లోని అనంత్‌నాగ్-రాజౌరీ లోక్‌సభ స్థానంలో 54.15 శాతం పోలింగ్ జరగడం విశేషం. అక్కడ గత కొన్ని దశాబ్దాల్లో ఇదే అత్యధికం. దీంతో జమ్మూ కశ్మీర్‌లో పోలింగ్ ప్రక్రియ ముగిసింది. అక్కడి 5 లోక్‌సభ స్థానాల్లో కలిసి 58 శాతం పోలింగ్ నమోదైంది. ఇది గత 40 ఏళ్లలో అత్యధికమని ఈసీ పేర్కొంది. అక్కడి బారాముల్లా (59 శాతం), శ్రీనగర్ (34.4 శాతం) స్థానాల్లోనూ ఈసారి అత్యధిక పోలింగ్ నమోదైంది. ఒడిశాలో 6 లోక్‌సభ స్థానాలతో పాటు వాటి పరిధిలోని 42 అసెంబ్లీ స్థానాలకు కూడా పోలింగ్ జరిగింది. శనివారంతో 28 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోని 486 లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ ముగిసింది. మిగిలిన 57 స్థానాలకు జూన్ 1న చివరిదైన ఏడో విడతలో పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెల్లడవుతాయి.

### ఓటేసిన ప్రముఖులు

రాజధాని ఢిల్లీలోని మొత్తం ఏడు లోక్‌సభ స్థానాలకూ ఈ విడతలోనే పోలింగ్ జరిగింది. దాంతో ప్రముఖులంతా ఓటింగ్‌కు తరలివచ్చారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, కేంద్ర మంత్రులు ఎస్.జైశంకర్, హర్దీప్‌సింగ్ పురి, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకా గాంధీ వద్రా దంపతులు, హరియాణా సీఎం నయాబ్‌సింగ్ సైనీ తదితరులు ఓటు వేశారు. ప్రియాంక కూతురు మిరాయా తొలిసారి ఓటేశారు. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ఆప్‌కు ఓటేయగా... ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ దంపతులు కాంగ్రెస్‌కు ఓటేయడం విశేషం. సోనియా, రాహుల్ ఓటేసిన న్యూఢిల్లీ లోక్‌సభ స్థానంలో ఆప్, కేజ్రీవాల్‌కు ఓటున్న చోట చాందినీచౌక్ స్థానంలో కాంగ్రెస్ బరిలో ఉండటమే ఇందుకు కారణం. ఢిల్లీలో రెండు పార్టీలూ కలిసి పోటీ చేస్తుండటం తెలిసిందే.

### బెంగాల్లో బీజేపీ అభ్యర్థిపై దాడి!

బెంగాల్లోని ఝూర్‌గ్రాంలో తృణమూల్ కార్యకర్తలు తన కాన్వాయ్‌పై దాడికి పాల్పడ్డారని బీజేపీ అభ్యర్థి ప్రణత్ తుడు ఆరోపించారు. తనతో పాటు భద్రతా సిబ్బందికి గాయాలైనట్టు తెలిపారు. బీజేపీ ఖుర్దా అసెంబ్లీ అభ్యర్థి, చిలికా సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రశాంత్ జగ్‌దేవ్ తన అనుచరులతో పాటు ఓ పోలింగ్ బూత్‌లోకి చొరబడి ఈవీఎంను పగలగొట్టారు. పోలింగ్ అధికారిని తీవ్రంగా గాయపరిచారు. ఆయనను పోలీసులు అరెస్టు చేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో మణికంఠ కోలాటం భజన బృందాల





నందిగామ (**గౌతమ్ న్యూస్** ): మణికంఠ కోలాటం 21 తేదీ నుండి 26 వరకు దేశ రాజధాని ఢిల్లీలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో మణికంఠ కోలాటం భజన బృందాల ప్రోగ్రాం లో పాల్గొని ప్రదర్శన చేయడం జరిగింది.. ఈ అవకాశం కల్పించిన తిరుమల తిరుపతి దేవస్థానం సాహిత్య ప్రాజెక్టు సార్ శ్రీ వెంకటేశన్, రంగా ఆధ్వర్యంలో మన బృందాల పాల్గొన్నారు,, అందరూ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరుకునే మణికంఠ మాస్టర్..

## ఇంత దారుణంగా మాట్లాడిన ప్రధాని దేశ చరిత్రలోనే లేరు

### ఇండియా కూటమి, మోదీ, ప్రియాంకా గాంధీ, దేశ చరిత్ర

న్యూఢిల్లీ/గోరఖ్‌పూర్(యూపీ): ప్రతిపక్ష ఇండియా కూటమినుద్దేశించి 'ముజ్రా'అంటూ ప్రధాని మోదీ



వ్యాఖ్యానించడంపై కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా తీవ్రంగా మండిపడ్డారు. ఇంత దారుణంగా మాట్లాడిన ప్రధానమంత్రి దేశ చరిత్రలోనే లేరని పేర్కొన్నారు. 'ప్రధానమంత్రి పదవిని దేశం యావత్తూ గౌరవిస్తుంది. అటువంటి పదవికున్న ఔన్నత్యాన్ని కాపాడండి'అని మోదీకి హితవు పలికారు. యూపీలోని గోరఖ్‌పూర్‌లో శనివారం ఆమె మాట్లాడారు. 'బిహార్‌లో ప్రధాని మోదీ ఏమన్నారో విన్నారా? దేశ చరిత్రలోనే అటువంటి భాష ను వాడిన ప్రధాని మరొకరు లేరు. అటువంటి మాటలు ప్రధాని నోట రాకూడదు. సహనం కోల్పోయిన మోదీ దేశానికి, దేశ ప్రజలకు ప్రతినిధిననే విషయం మర్చిపోతున్నారు. ఆయన అసలు రూపం బట్టబయలైంది'అని ప్రియాంక అన్నారు. 'దేశమే తన కుటుంబమని చెప్పుకుంటున్న వ్యక్తి అనాల్సిన మాటలు కావవి. కుటుంబసభ్యులు పరస్పరం గౌరవించుకోవాలి. ఎప్పటికీ అది అలాగే కొనసాగాలి' అని ప్రియాంక అన్నారు.

## ఏపీ ప్రజలకు అలర్ట్.. నేడు ఈ మండలాల్లో తీవ్ర వడగాల్పులు



ఏపీలో ఎండలు దంచి కొడుతున్నాయి. జనం ఇంటి నుంచి బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి. ముఖ్యంగా ఉదయం పదిగంటలు దాటిన తర్వాత భానుడి భగభగలకు రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈ క్రమంలోనే ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కీలక హెచ్చరికలు జారీ చేసింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు తోడుగా.. తీవ్రమైన వడగాల్పులు కూడా వీస్తాయని తెలిపింది. ప్రజలంతా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. రేపు (సోమవారం) 72 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 200 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఎల్లుండి (మంగళవారం) 165 మండలాల్లో తీవ్రవడగాల్పులు,149 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. నేడు తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు (72) శ్రీకాకుళం 3, విజయనగరం17, పార్వతీపురంమన్యం 10, అల్లూరి 2, అనకాపల్లి 2, కాకినాడ 6, కోనసీమ 2, తూర్పుగోదావరి 17, పశ్చిమగోదావరి 3, ఏలూరు 7, కృష్ణా 2, బాపట్ల కొల్లూరు మండలంలో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నేడు వడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు (200) శ్రీకాకుళం 12, విజయనగరం 7, పార్వతీపురంమన్యం 5, అల్లూరిసీతారామరాజు 8, విశాఖ 1, అనకాపల్లి 14, కాకినాడ 14, కోనసీమ11, తూర్పుగోదావరి 2, పశ్చిమగోదావరి 13, ఏలూరు 21, కృష్ణా 19, ఎన్టీఆర్ 17, గుంటూరు 17, పల్నాడు 12, బాపట్ల 19, ప్రకాశం 8 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈరోజు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో 40.9 డిగ్రీల ఉష్ణోగ్రత, పల్నాడు జిల్లా నరసరావుపేలో 40.8 డిగ్రీల ఉష్ణోగ్రత, ప్రకాశం జిల్లా కనిగిరిలో 40.7 డిగ్రీల ఉష్ణోగ్రత, తిరుపతి జిల్లా నాయుడుపేటలో డిగ్రీల ఉష్ణోగ్రత, కాకినాడ జిల్లా తుని, కృష్ణా జిల్లా కంకిపాడులో 40.5 డిగ్రీల ఉష్ణోగ్రత, నెల్లూరు జిల్లా మనుబోలులో డిగ్రీల ఉష్ణోగ్రత, ఏలూరు జిల్లా పెదవేగిలో 40 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో.. మరోవైపు తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో ప్రజలంతా వీలైనంత వరకూ ఇళ్లల్లోనే ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. అవసరమైతే తప్ప ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగింటి వరకూ ఇళ్లల్లోనే ఉండాలని సూచించింది. వయో వృద్ధులు, పిల్లలు, బాలింతలు, గర్భిణీలు జాగ్రత్తలు తీసుకోవాలని.. వీలైనంత ఎక్కువగా మంచినీళ్లు తాగాలని సూచించింది. వదులైన వస్త్రాలు ధరించాలని.. నల్లటి దుస్తులకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తలపై టోపీ లేదా గొడుగు తీసుకెళ్లాలని చెప్తున్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

# వృద్ధులకు ఆరోగ్య ధీమా!

(విశ్లేషణ)

అరవై అయిదేళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఇది అక్షరాలా ఆనందం కలిగించే వార్త. పిల్లలు, విద్యార్థులు, గర్భిణులు, సీనియర్ సిటిజన్లతో సహా అన్ని వర్గాలకూ ఆరోగ్య బీమా పాలసీలు అందివ్వాలనే కొత్త నిర్ణయం వచ్చింది. దేశంలోని బీమా పాలసీలకు సంబంధించి అత్యున్నత నియంత్రణ సంస్థ అయిన 'భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ' (ఐఆర్‌డీఏఐ) ఆ మేరకు బీమా సంస్థలన్నిటికీ ఆదేశాలు జారీ చేసింది. ఇకపై క్యాన్సర్, హృద్రోగం, మూత్రపిండాల వైఫల్యం, ఎయిడ్స్ లాంటి వ్యాధులున్నాయని ఆరోగ్య బీమా పాలసీలు నిరాకరించడానికి వీల్లేదని తేల్చింది. అదే సమయంలో, నియమ నిబంధనలు పాటిస్తూ ఆయా వయసుల వారికి తగ్గట్టుగా ప్రత్యేకమైన బీమా పాలసీలు రూపొందించుకొనే స్వేచ్ఛ సంస్థలకు ఇచ్చింది. దీంతో, ఇప్పుడిక 65 ఏళ్ళు, ఆపై బడిన తర్వాత కూడా కొత్తగా ఆరోగ్య బీమా పాలసీ తీసుకొనే వీలు చిక్కింది. 70 ఏళ్ళ పైబడిన ప్రతి ఒక్కరినీ కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం కిందకు తెస్తామని అధికార పక్షం పేర్కొన్న కొద్ది రోజులకే ఈ నిర్ణయం రావడం గమనార్హం. అలాగే, సీనియర్ సిటిజన్ల సమస్యలు, ఆరోగ్య బీమా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికై ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని బీమా సంస్థలకు ప్రాధికార సంస్థ సూచించింది. పాలసీ కొనడానికి ముందే ఆరోగ్య ఇబ్బందులు ఉన్నప్పటికీ వారికి తగిన ఆరోగ్య బీమా పాలసీలు తప్పక ఇవ్వాలని పేర్కొంది. ముందుగానే ఉన్న వ్యాధుల (పీఈడీ) విషయంలో బీమా రక్షణకు నిరీక్షించే కాలాన్ని మునుపటి 48 నెలల నుంచి 36 నెలలకే తగ్గించింది. బీమా అంశంలో ఈ సరికొత్త సంస్కరణలు అటు ఊహించని ఆరోగ్య ఖర్చులు ఎదురైన వృద్ధులకే కాక, వయసు మీద పడ్డ తల్లితండ్రుల సంరక్షణ బాధ్యతలు చూసుకుంటున్న ఉద్యోగులకూ పెద్ద ఊరట. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, వ్యాధుల బారి నుంచి తమకు ప్రేమాస్పదులైన వ్యక్తులకు రక్షణనిచ్చేందుకు కొండంత అండ. వయోవృద్ధులకు పరిమిత ప్రయోజనాలే అందిస్తున్న ప్రస్తుత ధోరణి నుంచి బీమా సంస్థలు బయటకొచ్చి, తల్లితండ్రులతో సహా పాలసీదారు కుటుంబం మొత్తానికీ సమగ్ర బీమా వసతి కల్పించేలా కొత్త పాలసీలు తేగలుగుతాయి. ఇప్పటికే ఉన్న పాలసీలను సైతం మార్చగలుగుతాయి. నిజానికి, వయసు మీద పడ్డాకనే ఎవరికైనా ఆరోగ్య బీమా మరింత అవసరం, ఉపయోగం. ఇప్పటి దాకా నిర్ణీత వయసు దాటాక వ్యక్తిగత ఆరోగ్య బీమాకు వీలుండేది కాదు. కానీ, కొత్త సంస్కరణలతో ఆ అడ్డంకి తొలగింది. ప్రత్యేకించి రానున్న రోజుల్లో మన దేశ జనాభాకు ఇది కీలకం. 2011 తర్వాత దేశంలో జనగణన జరగలేదన్న మాటే కానీ, ఐరాస జనాభా నిధి, ఇతర నిపుణుల లెక్క ప్రకారం భారత జనాభా చైనాకు సమానంగా ఉంది. 2023లో ఒక దశలో మనం చైనాను దాటినట్టు కూడా అంచనా. ఈ ఐరాస అంచనాల ఆధారంగా నిరుడు 'భారత వార్ధక్య నివేదిక - 2023'ను సిద్ధం చేశారు. దాని ప్రకారం దేశంలో 10 శాతమున్న సీనియర్ సిటిజన్ల జనాభా వచ్చే 2050 నాటికి ఏకంగా 30 శాతానికి పెరగనుంది. మరోమాటలో అరవై ఏళ్ళ పైబడిన వారి సంఖ్య 2022 నాటి 14.9 కోట్ల నుంచి 34.7 కోట్లకు చేరుతుంది. అది అమెరికా ప్రస్తుత జనాభా కన్నా ఎక్కువ. ఒక్క భారత్‌లోనే కాదు... అభివృద్ధి చెందిన అనేక దేశాల్లో వయోవృద్ధులు దాదాపు 16 నుంచి 28 శాతం దాకా ఉన్నారు. మెరుగైన ఆరోగ్య వసతులు, పెరిగిన ఆయుఃప్రమాణం వల్ల ఈ సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ సీనియర్ సిటిజన్ల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వ నిధులతో ప్రజారోగ్య వ్యవస్థలున్నా, ఇతర దేశాల్లో మాత్రం ఖరీదైన ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణే దిక్కు. అలాంటి చోట్ల ఖర్చెక్కువ, వయసు పెరిగే కొద్దీ ఆరోగ్య బీమాకు చెల్లించాల్సిన ప్రీమియమ్‌లూ ఎక్కువన్నది నిజమే. కానీ, 65 ఏళ్ళు దాటితే కొత్తగా ఆరోగ్య బీమా తీసుకోవడానికి వీలు కాదనే నిబంధన చాలా దేశాల్లో లేదని గమనించాలి. ఇప్పుడు మన దేశమూ ఆ మార్గంలోకి వచ్చి, గరిష్ఠ వయఃపరిమితి షరతు లేకుండా, అన్ని వయసుల వారికీ ఆరోగ్య బీమా పాలసీలు అందుబాటులోకి తెచ్చిందన్న మాట. దానికి తోడు పీఈడీ నిరీక్షణ కాలాన్ని తగ్గించడం, తీవ్ర వ్యాధులున్నా సరే బీమా ఇవ్వాలనడం ప్రజానుకూల, ప్రశంసాత్మక నిర్ణయాలు. ప్రాధికార సంస్థ ఆ మధ్య జీవిత బీమా పథకాల సరెండర్ ఛార్జీల విషయంలో సంస్కరణలు తెచ్చింది. మళ్ళీ ఇప్పుడిలా వినియోగదారుల పక్షాన మరోసారి మరికొన్ని నిబంధనల్ని సవరించడం విశేషం. అయితే, అదే సమయంలో బీమా సంస్థలు తమ ఉత్పత్తులను వినియోగదారులకు స్నేహపూర్వకంగా ఉండేలా చూడడం అవసరం. ప్రాధికార సంస్థ ఆదేశాల స్ఫూర్తిని విస్మరించి, అందుబాటులో లేని అతి ఖరీదైన పాలసీలను సంస్థలు తీసుకొస్తే నిష్ప్రయోజనం. అర్థం కాని సాంకేతిక పదజాలం, సంక్లిష్టతలతో పాలసీలు తీసుకొచ్చినా కస్టమర్లు విముఖత చూపుతారు. పాలసీలలో పారదర్శకత పాటిస్తూ, ఇబ్బంది లేకుండా సులభంగా క్లెయిమ్‌లు పరిష్కారమయ్యే మార్గాన్ని బీమా సంస్థలు అనుసరిస్తే మంచిది. అప్పుడే వినియోగదారులు ఉత్సాహంగా ముందుకు వస్తారు. తాజా బీమా సంస్కరణల తాలూకు ఫలితమూ సమాజానికి అందివస్తుంది. దేశంలోని సీనియర్ సిటి జన్లలో నూటికి 98 మందికి ఇవాళ్టికీ ఆరోగ్య బీమా లేకపోవడం సిగ్గుచేటు. అంతకంతకూ పెరుగు తున్న వైద్య, ఆరోగ్యసేవల ఖర్చు రీత్యా బీమా ఆపత్కాలంలో బలమైన భరోసా. జీవితం పొడు గునా కుటుంబానికీ, సమాజానికీ తమ వంతు సేవ చేసి, ప్రకృతి సహజపరిణామంగా వయసుపై పడ్డ ఈ పండుటాకుల గురించి పాలకులు లోతుగా ఆలోచించాలి. బీమా పాలసీలొక్కటే సరిపోవు. ఆర్థికంగానే కాక ఆరోగ్యపరంగానూ వారి బాగు కోసం ఇతర ప్రత్యామ్నాయాలనూ అన్వేషించాలి.

# పాత ఫైళ్లతో డబ్బులు డ్రా చేసిందెవరు..?

బల్దియాలో ఇంటెలిజెన్స్ పోలీసుల ఆరా

కాంట్రాక్టర్లకు అధికారుల మధ్య వారధిపై విచారణ

పలువురు ఉద్యోగుల తీరుపై సమాచార సేకరణ

200 ఎంబీ బుక్స్ విషయంలో కూపీ లాగుతున్న అధికారులు




హైదరాబాద్ : గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ పేషీలో ఓ ఉద్యోగి పాత ఫైళ్ల (ఎంబీ బుక్కు)పై బదిలీపై వెళ్లిన కమిషనర్ సంతకాలతో డబ్బులు డ్రా చేసిన వైనంపై ఇంటెలిజెన్స్ పోలీసులు దృష్టి సారించారు. ఈ తతంగంపై ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో 'పాత ఫైళ్లపై బిల్లులు' అనే కథనం ప్రచురించింది. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న ఇంటెలిజెన్స్ అధికారులు నాలుగురోజులుగా కూపీ లాగుతున్నారు. నిఘా వర్గాలు బుధవారం నుంచి రంగంలోకి దిగి శనివారం రాత్రి వరకు బల్దియాలోని పలు విభాగాల్లో రహస్య సేకరణ చేశారు. ముందుగా ఇంటెలిజెన్స్ జిల్లా ఉన్నతాధికారి నుంచి ఇంటెలిజెన్స్ ఇన్‌స్పెక్టర్, ఒక ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు ఒక లెటర్ తెచ్చి బల్దియా అధికారులకు ఇచ్చి వివరాలు కావాల్సిందిగా కోరారు. అయినా బల్దియా అధికారులు కాలయాపన చేస్తున్నట్టు సమాచారం. అయినా నిఘా వర్గాలు రహస్యంగా వివరాలు సేకరించినట్టు విశ్వసనీయ సమాచారం. తప్పుడు మార్గంలో డబ్బులు దండుకుని పాత కమిషనర్ సంతకాలు చేయించిన 200 ఎంబీ (మెజర్‌మెంట్ పుస్తకం) ఎవరి వద్ద ఉన్నాయి? అవి సంతకాలు చేయించి తీసుకుని వచ్చి ఇంజనీరింగ్, డీబీ(డ్రాయింగ్ బ్రాంచి) నుంచి గ్రీన్ సిగ్నం ఇప్పించింది ఎవరు? అనే కోణంలో ఆరా తీస్తున్నారు. ఇంకా ఇంటెలిజెన్స్ అధికారులు ఒక అడుగు ముందుకు వేసి నక్కలగుట్ట, కాశిబుగ్గ, కాజీపేటలో పనిచేస్తున్న ఇద్దరు ఏఈలను, ఒక డీఈతో పాటు 6గురు డీబీ అధికారులను విచారించి వివరాలు సేకరించినట్టు తెలిసింది. వారు నలుగురు బడా కాంట్రాక్టర్లకు మాత్రమే బిల్లులు చేశామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే పని చేసినట్టు వెల్లడించినట్టు విశ్వసనీయ సమాచారం. 200 ఎంబీ బుక్కులు దొరికేంత వరకు సమస్య ఝఠిలంగానే ఉంటుందని, సేకరించిన వివరాలను రాష్ట్ర అధికారులకు పంపించినట్టు అధికారులు తెలిపారు.

ప్రధాన పాత్రధారి కోసం వేట

బల్దియాలో కాంట్రాక్టర్లకు, ఇంజనీరింగ్ అధికారులకు, డీబీ సిబ్బందికి మధ్య సమన్వయకర్తగా వ్యవహరించిన వ్యక్తి పూర్తి వివరాలపై ఇంటెలిజెన్స్ అధికారులు కూపీ లాగుతున్నారు. కాంట్రాక్టర్ల నుంచి ఒక్కో ఎంబీకి రూ.10 నుంచి 20వేలు తీసుకుని అడ్డదారిలో ఎంబీ పుస్తకాలపై సంతకాలు చేయించినట్టు తెలుసుకున్నారు. అలాగే తన సామాజికవర్గానికి చెందిన ఉన్నతాధికారుల అండదండలతోనే తన సామాజికవర్గానికి చెందిన కాంట్రాక్టర్లకు, డబ్బులు ఇచ్చిన వారికి ఎంబీలపై సంతకాలు చేయించినట్టు తెలిసింది. అయితే సదరు వ్యక్తి గతంలో ఎక్కడ పని చేశాడు? ఇతడికి బల్దియాలో ఎవరు సహకరిస్తున్నారు? 200 ఎంబీ బుక్కులు ఎవరి వద్ద ఉన్నాయి? అనే కోణంలో ఆరాతీస్తున్నారు.

# 5 దశల్లో.. 50.72 కోట్ల మంది

## పోలింగ్ వివరాలు వెల్లడించిన ఈసీ




న్యూఢిల్లీ, మే 25: ఎన్నికల్లో ఒక్కో దశలో ఎంతమంది ఓటర్లు ఓటు వేశారన్న వివరాలను ఎన్నికల సంఘం (ఈసీ) శనివారం వెల్లడించింది. ఐదు దశల పోలింగ్‌లో మొత్తం 50.72 కోట్ల మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పేర్కొంది. ఒక్కో దశ వారీగా కూడా వివరాలను ప్రకటించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఐదు దశలకు కలిపి నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 76.41 కోట్ల మంది కాగా, వీరిలో 50,72,97,288 మంది ఓటు వేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతీ దశ పోలింగ్ ముగిసిన తర్వాత ఈసీ, పోలింగ్ శాతాన్నే వెల్లడిస్తోందిగానీ పోలైన ఓట్ల సంఖ్యను తెలియజేయటం లేదని పెద్ద ఎత్తున విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఏడీఆర్ సంస్థ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి.. పోలింగ్‌బూత్‌ల వారీగా పోలైన ఓట్ల వివరాలను తెలిపే ఫాం 17సీలను ఈసీ తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసే విధంగా ఆదేశించాలని కోరింది. అయితే, సుప్రీంకోర్టు అందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ నేపథ్యంలో, ఈసీ తనంతట తానే పోలైన ఓట్ల వివరాలను వెల్లడించటం విశేషం. నియోజకవర్గాల వారీగా పోలైన ఓట్ల వివరాలను కూడా త్వరలోనే వెల్లడిస్తామని తెలిపింది. ఈ సందర్భంగా తనపై వచ్చిన విమర్శలపై ఈసీ వివరణ ఇస్తూ.. ఎన్నికల ప్రక్రియను గందరగోళపర్చటానికి తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ధ్వజమెత్తింది.

పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

| దశ | సీట్లు | ఓటర్లు (కోట్లలో) | పోలైన ఓట్లు | శాతం |
|---|---|---|---|---|
| 1 | 102 | 16.64 | 11,00,52,103 | 66.14 |
| 2 | 88 | 15.86 | 10,58,30,572 | 66.71 |
| 3 | 94 | 17.24 | 11,32,34,676 | 65.68 |
| 4 | 96 | 17.71 | 12,24,69,319 | 66.71 |
| 5 | 49 | 8.96 | 5,57,10,618 | 62.20 |

పోలింగ్‌బూత్‌ల వారీగా పోలైన మొత్తం ఓట్ల వివరాలు ఫాం 17సీలలో ఉంటాయని, ఎన్నికల్లో పాల్గొనే ప్రతీ అభ్యర్థి తాలూకు పోలింగ్ ఏజెంట్లకు ఈ ఫాంలను అందజేయటం జరుగుతుందని ఈసీ గుర్తు చేసింది. దాదాపు 10.5 లక్షల పోలింగ్ బూత్‌ల వారీ వివరాలు ఈ విధంగా పోలింగ్ ఏజెంట్ల వద్ద ఉంటాయని, పోలైన ఓట్ల సంఖ్యను మార్చటం ఎవరికీ సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఓట్ల లెక్కింపు రోజున ఏజెంట్లు లేదా అభ్యర్థులు 17సీ కాపీలను తమ వెంట తెచ్చుకొని, ప్రతీ రౌండ్‌లో పోలైన ఓట్లను సరిపోల్చుకుంటారని పేర్కొంది. పోలింగ్ శాతాన్ని వెల్లడించటంలో జాప్యం జరుగుతోందన్న విమర్శపై ఈసీ స్పందిస్తూ.. ఓటర్ టర్న్‌అవుట్ యాప్‌లో పోలైన ఓట్ల వివరాలు అందరికీ నిరంతరం అందుబాటులో ఉంటున్నాయని పేర్కొంది. పోలింగ్ జరిగే రోజున ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.30 వరకూ ప్రతీ రెండుగంటలకు ఒకసారి పోలింగ్‌శాతంపై అంచనాలను వెలువరిస్తుంటామని, అర్ధరాత్రి తర్వాత మొత్తం పోలింగ్ శాతాన్ని వెల్లడిస్తున్నాని పేర్కొంది. పోలైన ఓట్ల వివరాలను ఈసీ వెల్లడించటంపై సామాజిక కార్యకర్తలు హర్షం వెలిబుచ్చుతున్నారు. ఇది ప్రజల విజయమని అంజలి అనే సామాజిక కార్యకర్త పేర్కొన్నారు.

కావాలనే అనుమానాలు!

మన ఎన్నికల వ్యవస్థ ఎంతో బలమైనది. 70-72 ఏళ్ల నుంచి నడుస్తోంది. ఎటువంటి పొరపాట్లు జరగవు. కానీ, కొందరు పనిగట్టుకొని అనుమానాలు సృష్టిస్తుంటారు. ఈ అనుమానాలు ఎలా పుడుతుంటాయి.. ఎవరు సృష్టిస్తుంటారు.. దీనివల్ల మా శక్తిసామర్థ్యాలు ఎలా పక్కదారి పట్టాయనే విషయాలను ఒకరోజు దేశానికి తెలియజేస్తాం.

# ముస్లిం ఓట్ల కోసం 'ఇండియా' ముజ్రా డ్యాన్స్

దళితులు, బీసీల రిజర్వేషన్లు లాగేసి ముస్లింలకు ఇచ్చేస్తారు: మోదీ



ఢిల్లీ : ముస్లింల ఓటు బ్యాంకు కోసం ఇండియా కూటమి 'ముజ్రా డ్యాన్స్' చేస్తోందని, దళితులు, బీసీల రిజర్వేషన్లను దోచుకుని ముస్లింలకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. "విపక్ష కూటమి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుంది. ఎంతగా అంటే, ముస్లింలకు గుండుగుత్తగా రిజర్వేషన్లను మళ్లించేసినా కోర్టులు సైతం అడ్డుకోలేనంతగా మార్చేస్తుంది. నేను చెబుతున్న ఈ వ్యాఖ్యలను లిఖిత పూర్వకంగా ఖండించమని సవాల్ రువ్వుతున్నా. కానీ, వారు అలా చేయరు" అని మోదీ వ్యాఖ్యానించారు. అయితే, కూటమి ప్రయత్నాలను తాము అడ్డుకుంటామన్నారు. శనివారం బిహార్‌లో పర్యటించిన మోదీ బక్సర్, కారాకట్, పాటలీపుత్ర లోక్‌సభ స్థానాల్లో ఎన్డీయే కూటమి పక్షాల తరఫున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇండియా కూటమిపై తీవ్ర విమర్శలు చేశారు. కూటమి పార్టీలు పొరుగు దేశాలకు భయపడుతున్నాయని అన్నారు. ఉగ్రవాదంపై తన పోరును అడ్డుకునేందుకు ఈ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని దుయ్యబట్టారు. బిహార్ నుంచి వలస వెళ్లిన వారిపై పంజాబ్, తెలంగాణలలోని కాంగ్రెస్ నాయకులు, తమిళనాడులోని డీఎంకే, బెంగాల్‌లోని టీఎంసీ నేతలు అవమానకరంగా మాట్లాడారని, ఈ వ్యాఖ్యలు ఇక్కడివారిని ఎంత బాధ పెట్టాయో తనకు తెలుసునని వ్యాఖ్యానించారు. బిహారీలను ఇంతగా అవమానిస్తున్నా ఇక్కడి ఆర్జేడీ నాయకులకు కనీసం నిరసన తెలిపే ధైర్యం కూడా లేదని దుయ్యబట్టారు. తమ లాంతరు(ఎన్నికల గుర్తు)తో ముజ్రా డ్యాన్స్ చేయడమే వచ్చని ఎద్దేవా చేశారు. ముజ్రా అనేది మొఘలుల పాలనాకాలంలో పురుషులను ఆకట్టుకోవడానికి మహిళలు చేసే నృత్యం పేరు. బిహార్‌లోని ప్రధాన సామాజిక వర్గం యాదవులు సహా ఇతర సామాజిక వర్గాల పేర్లను ఉటంకించిన ప్రధాని.. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. వీరంతా తమ రాజ్యాంగ హక్కులను కోల్పోతారని చెప్పారు. "ఇండియా కూటమి ఓటమి దిశగా పయనిస్తోంది. జూన్ 4న ఫలితం చూశాక.. ఆర్జేడీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఒకరినొకరు కుమ్ముకుని.. ఒకరి బట్టలు ఒకరు చించుకోవడం ఖాయం" అని మోదీ అన్నారు.

మోదీ బస చేసిన హొటల్‌కు రూ.80.6 లక్షల బకాయి

మైసూర్: ప్రధాని మోదీ 2023 ఏప్రిల్‌లో కేంద్రప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు కర్ణాటకలోని మైసూర్‌కు వచ్చారు. ఈ సమయంలో ఆయన రాడిసన్ బ్లూ ప్లాజా హొటల్‌లో ఆయన బస చేశారు. అయితే.. దీనికి సంబంధించి రూ.80.6 లక్షల బిల్లును చెల్లించలేదని హొటల్ యాజమాన్యం తాజాగా తెలిపింది. దీనిపై న్యాయపోరాటం చేయనున్నట్టు పేర్కొంది. 2023 ఏప్రిల్‌లో 3 రోజుల పాటు మైసూర్‌లో 'ప్రాజెక్టు టైగర్' 50వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయిన వ్యయంలో కేంద్రం నుంచి ఇంకా రూ.3.33 కోట్లు రావాల్సి ఉంది. దీనిలో మోదీ బస చేసిన హొటల్ బిల్లు కూడా ఉందని అ?ధికారులు తెలిపారు.

నేను 7 సార్లు గెలవొచ్చు!

దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆశీస్సులు తనకు ఉన్నాయని, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఏడు సార్లు గెలిపిస్తానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. "మూడు సార్లు, ఐదు సార్లు, లేదా ఏడుసార్లు గెలవొచ్చు" అని ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోదీ అన్నారు. కేంద్రంలో ఈసారి కూడా బీజేపీనే అధికారంలోకి వస్తే మోదీ వరుసగా మూడోసారి ప్రధాని అవుతారు. ఈ రికార్డు ఇప్పటి వరకు నెహ్రూ పేరు మీద ఉంది.

## ఒంటెల్లాంటి చెట్లు! ఇవి కేవలం అక్కడ మాత్రమే..



ఢిల్లీ : మనం ఎన్నో రకాల చెట్లను చూసుంటాం. అందులో పొట్టివిగా, పొడవుగా ఏవైనా కావచ్చు. కానీ ఈ వింతరకమైనా చెట్లను ఎప్పుడైనా చూశారా! అచ్చం గజస్తంభాలను పోలిన విధంగా ఉన్నాయి. ఒంటె మెడలలాగా పొడవుగా, ఏనుడు ఆకారంలో భారీగా ఉన్నాయి. అవేంటో చూసేయండి! నిలువునా స్తంభాల్లా పెరిగే ఈ చెట్లను బేయబాబ్ చెట్లు అని అంటారు. ఇవి ఎక్కువగా మడగాస్కర్‌లోను, అరేబియన్ ద్వీపకల్పంలోను, ఆఫ్రికా ప్రధాన భూభాగంలోను, ఆస్ట్రేలియాలోను కనిపిస్తాయి. బేయబాబ్ చెట్లలో తొమ్మిది రకాలు ఉంటే, వాటిలో ఆరు రకాలు కేవలం మడగాస్కర్‌లో మాత్రమే కనిపిస్తాయి. మిగిలిన వాటిలో రెండు రకాలు అరేబియన్ ద్వీపకల్పంలోను, ఆఫ్రికా ప్రధాన భూభాగంలోను, మరో రకం ఆస్ట్రేలియాలోను కనిపిస్తాయి. వీటి ప్రత్యేకతలు చాలానే ఉన్నాయి. ఇవి నిట్ట నిలువుగా పెరుగుతాయి. కాండానికి చిట్టచివర మాత్రమే కొమ్మలు ఉంటాయి. ఈ చెట్లు ఒంటెల్లాంటివి. వీటి కాండం చుట్టుకొలత 23 అడుగుల నుంచి 36 అడుగుల వరకు ఉంటుంది. ఆకురాలే కాలంలో కూడా ఈ చెట్లు తమ కాండంలో లీటర్ల కొద్ది నీటిని నిల్వ ఉంచు కుంటాయి. ఈ చెట్లు వెయ్యేళ్ల నాటివని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ శతాబ్ది ప్రారంభంలో దక్షిణాఫ్రికాలో బేయబాబ్ చెట్లు పెద్ద సంఖ్యలో మరణించాయి. అయితే, అవి చీడపీడల వల్ల కాకుండా, నీటి కొరత కారణంగానే మరణించినట్లు శాస్త్రవేత్తలు తేల్చారు.

## జయలలితపై అన్నామలై సంచలన వ్యాఖ్యలు



చెన్నై: తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై మాజీ సీఎం, దివంగత జయలలితపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు రాష్ట్రంలో జయలలిత "హిందుత్వ నాయకురాలి'గా ఉందని అన్నారు. ఆమె అందరికంటే ఉన్నతమైన హిందుత్వ నాయకురాలిగా అభివర్ణించారు. ఇటీవల ఆయన జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. జయలలిత మరణం తరువాత అన్నాడీఎంకే హిందుత్వ భావజాలానికి దూరమైందని అన్నారు. అనంతరం తమిళనాడులో ఏర్పడిన శూన్యతను పూరించడానికి బీజేపీకీ మంచి అవకాశం ఉందని అన్నారు. 'జయలలిత జీవించి ఉన్నంత వరకు ఆమె తమిళనాడులో అందరికన్నా చాలా ఉన్నతమైన హిందుత్వ నాయకురాలు. 2014కి ముందు, బీజేపీతొ జయలలిత వంటి లీడర్లు కలిసి ఉన్నప్పుడు, హిందుత్వ భావజాలం ఉన్న ఓటర్ల సహజంగానే జయలలితను తమ ఛాయిస్‌గా ఎన్నుకుంటారు. ఆమె తన హిందూత్వ భావజాలాన్ని బహిరంగంగా ప్రదర్శించేవారు' అని అన్నామలై పేర్కొన్నారు. బీజేపీ నేతలు కాకుండా అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి మద్దతు పలికిన వారిలో దేశంలోనే తొలి రాజకీయ నాయకురాలు జయలలిత అని తెలిపారు. 2002-03లో తమిళనాడులో మతమార్పిడి నిరోధక చట్టాన్ని రూపొందించారని ప్రస్తావించారు. మరోవైపు అన్నామలై ప్రకటనపై జయలలిత సన్నిహితురాలు వీకే శశికళ ఘాటుగా స్పందించారు., అన్నామలై చేసిన ఈ వ్యాఖ్యలు జయలలితపై ఆయనకున్న అజ్ఞానాన్ని, అపార్థాన్ని తెలియజేస్తున్నాయని పేర్కొంది. జయలలిత లాంటి ప్రజానాయకురానికి ఎవరూ ఇరుకున పెట్టలేరని శశికళ అన్నారు. జయలలిత తన చివరి శ్వాస వరకు ఎంజీఆర్ చూపిన బాటలోనే నిజమైన ద్రవిడ నాయకురాలిగా జీవించారని తెలిపారు. హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు ఇలా అన్ని వర్గాల వారు కీర్తించుకునే నాయకురాలని, అమ్మ కుల మత అడ్డంకుల్ని అధిగమించిన గొప్ప నాయకురాలని కొనియాడారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ఆమె తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. జయలలితకు దేవుడిపై నమ్మకం ఉందనే విషయం అందరికీ తెలిసిందేనని, అయితే ఆమె ఎప్పుడూ ఒకే మతాన్ని నమ్మలేదని శశికళ అన్నారు. అందరినీ సమానంగా చూసే ఏకైక నాయకురాలు జయలలిత అని శశికళ అన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై ఈసీ కీలక ఆదేశాలు




విజయవాడ: కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు కలెక్టర్లకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై ఈసీ మెమో జారీ చేసింది. పోస్టల్ బ్యాలెట్‌పై అటెస్టేషన్ అధికారి అధికారిక ముద్ర లేకపోయినా ఆ బ్యాలెట్‌ను తిరస్కరించవద్దని ఈసీ స్పష్టం చేసింది. ఫాం 13ఏ పై రిటర్నింగ్ అధికారి తన సంతకం సహా పూర్తి వివరాలు నింపి ఉంటే అధికారిక ముద్ర లేకపోయినా ఆ బ్యాలెట్ చెల్లుబాటు అవుతుందని తెలిపింది. పోస్టల్ బ్యాలెట్‌పై సదరు రిటర్నింగ్ అధికారి సంతకం సహా బ్యాలెట్‌ను ధృవీకరించేదుకు రిజిస్టర్‌తో సరిపోల్చుకోవాలని ఈసీ వెల్లడించింది. పోస్టల్ బ్యాలెట్ కవర్ ఫాం సి పై ఎలెక్టర్ సంతకం లేదని సదరు బ్యాలెట్‌ను తిరస్కరించరాదని ఈసీ స్పష్టం చేసింది. ఫాం 13ఏ లో ఓటర్ సంతకం లేకపోయినా, రిటర్నింగ్ అధికారి అటెస్టేషన్ సంతకం లేకపోయినా, బ్యాలెట్ సీరియల్ నెంబరు లేకపోయినా సదరు బ్యాలెట్ తిరస్కరించ వచ్చని స్పష్టం చేసింది. పోస్టల్ బ్యాలెట్ పేపరుపై నిబంధనల ప్రకారం ఓటు నమోదు చేయక పోయినా సదరు ఓటు తిరస్కరణకు గురి అవుతుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## మహర్లూ సాల్ట్ లేక్.. కాలంతో పాటు తన రంగును కూడా!




ప్రకృతి అద్భుతాల్లో ఒకటి.. మహర్లూ సరస్సు. దక్షిణ ఇరాన్ లోని షిరాజ్ నగరానికి సమీపంలో దాదాపు 600 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉందీ ఉప్పు నీటి సరస్సు. ఓ పక్క తెలుపు, మరో పక్క లేత గులాబీ రంగుతో.. సందర్శకుల్ని మెస్మరైజ్ చేస్తుంది. ఎత్తైన ప్రాంతంలో కొలువుదీరిన ఈ కొలను కాలానుగుణంగా తన రంగును మార్చుకుంటుంది. షిరాజ్‌కు ఆగ్నేయంగా 27.0 కిమీల (16.8 మైళ్ళు) వరకూ ప్రవహిస్తుంది. సాధారణంగా వేసవి చివరి నాటికి ఆవిరైపోతుంది. ఆ సమయంలోనే ఇది పింక్ కలర్‌లోకి మారి.. ప్రకృతి ప్రియుల్ని ఆకర్షిస్తుంది. సూక్ష్మజీవుల కారణంగా ఇది పింక్ కలర్‌లోకి మారుతుందని శాస్త్రవేత్తలు తేల్చారు. నీటి మట్టం మరింత తగ్గగానే ముదురు గులాబీ రంగులోకి మారుతుంది. ఇందులో పేరుకున్న ఉప్పే.. ఈ సరస్సు మధ్యలో లేదా తీరంలో నిలబడటానికి.. దిమ్మలా, ఒడ్డులా మారుతుంది. ఇలాంటి పింక్ సరస్సులు ప్రపంచవ్యాప్తంగా మరిన్ని ఉన్నాయి. రష్యాలోని ఆల్టై పర్వత ప్రాంతంలో ఉన్న సైబీరియన్ పింక్ లేక్ కూడా గతంలో వైరల్ అయ్యింది. ఆ సరస్సు మధ్యలోంచి రైలు పట్టాలు వేయడంతో సందర్శకులను అది మరింత ఆకట్టుకుంటోంది. 'ఆర్టెమియా సాలినా' అనే ఉప్పు నీటి రొయ్యల జాతి కారణంగానే ఆగస్ట్ సమయంలో.. సైబీరియన్ సరస్సుకి గులాబీ రంగు వస్తుందని నిపుణులు తేల్చారు.

# మౌంట్ ఎవరెస్ట్‌పై పర్యాటకుల తాకిడి

ఢిల్లీ: ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఎవరెస్ట్ శిఖరంపై పర్యాటకుల తాకిడి పెరిగింది. దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలను చూసిన వారంతా తెగ ఆశ్చర్యపోతున్నారు. ఇంతమంది ఈ ఉన్నత పర్వతాన్ని అధిరోహించడానికి సిద్ధమయ్యారా? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించే వారి సంఖ్య ప్రతి ఏటా వేగంగా పెరుగుతోంది. బేస్ క్యాంప్‌లో పర్యాటకులు క్యూ కడుతున్నారు. బీబీసీ నివేదిక ప్రకారం ఇటీవల ఇద్దరు పర్వతారోహకులు మృతి చెందారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో వందలాది మంది పర్వతారోహకుల క్యూ కనిపిస్తుంది. వీరిని చూస్తుంటే నగరంలోని రోడ్లపై ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నారేమోనని అనిపిస్తుంది. ఈ ఫొటోను చూసిన ది నార్తర్నర్ అనే యూజర్ ఇలా రాశాడు. 'ఎవరెస్ట్ అతి ఎత్తయిన శిఖరం. అయిత ఇప్పుడది మురికిగా మారింది. ఇక్కడ మనుషుల మృతదేహాలు కనిపిస్తున్నాయి. మంచులో



కూరుకుపోతున్నవారికి సహాయం అందించేందుకు ఇక్కడ ఎవరూ లేరు. కాలుష్యం మరింతగా పెరుగుతోంది. చుట్టూ దుమ్ము, ధూళి



కనిపిస్తోంది. ఇది ఎప్పటికి అదుపులోకి వస్తుంది?' అని ప్రశ్నించాడు. భారత పర్వతారోహకుడు రాజన్ ద్వివేది మే 19 ఉదయం 6 గంటలకు ఎవరెస్టును విజయవంతంగా అధిరోహించారు. ఆయన అక్కడి పరిస్థితి చూసి విచారం వ్యక్తం చేశారు. ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో 'ఎవరెస్ట్ పర్వతారోహణ అంత సులభం కాదు. 1953 మేలో తొలిసారిగా ఎవరెస్ట్ అధిరోహించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ మొత్తం ఏడు వేల మంది ఎవరెస్ట్‌ను అధిరోహించారు. అయితే ఇక్కడి చలి వాతావరణం, గాయాల కారణంగా చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలా మృతి చెందిన వారికి సంబంధించిన డేటా ఎక్కడా లేదు. దానిని ఎవరూ లెక్కించడం లేదు. గంటకు 100 నుండి 240 మైళ్ల వేగంతో వీచే బలమైన గాలులను ఎదుర్కోవడం పర్వతారోహకులకు పెద్ద సవాలు' అని ఆయన పేర్కొన్నారు. రాజన్ ద్వివేది ఒక వీడియోను కూడా షేర్ చేశారు. ఆ వీడియోలో మంచు శిఖరాలపై లెక్కకు మించిన పర్వతారోహకులు కనిపిస్తారు.

## మోదీజీ మాటలకు అర్థాలు వేరులే!



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న వ్యాఖ్యలు ఎందుకో ఆయన స్థాయికి తగినట్లు ఉండడం లేదు. తాజాగా ఇండియా టీవీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఆయన కాన్ఫిడెన్స్‌కు నిదర్శనమా? లేక అత్యాశకు ప్రతిబింబమా? అనే ప్రశ్నలకు ఆస్కారం ఇస్తోంది. 2047 వరకు ఆయన వికసిత్ భారత్ కోసం పాటుపడుతూ.. ఆ కల సాకారం కోసం 2047 వరకు నిరంతరం శ్రమించే బాధ్యతను దేవుడు తన మీద పెట్టాడని ప్రధాని మోదీ అన్నారు. దేవుడు తననో ప్రత్యేక కార్యం మీద పంపాడని తనకు అనిపిస్తోందని ఆయన అన్నారు. దేవుడు తనకు దారిచూపించడమే కాకుండా శక్తినిచ్చాడని, 2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్యం నెరవేర్చే వరకు దేవుడు తనను పైకి పిలవడని విశ్వాసం ఉందని మోదీ పేర్కొన్నారు. ఇది వినడానికి బాగానే ఉంది. కానీ ప్రజాస్వామ్య దేశంలో ఆయన మాట్లాడినట్లు అనిపించదు. నియంతల రాజ్యంలోనో, చక్రవర్తుల పాలనలోనో, లేక మతపరమైన నమ్మకాలు అధికంగా ఉన్న దేశాలలోనో ఇలాంటి ప్రసంగాలు చేస్తే తప్పక జనం వినాల్సి ఉంటుంది. కానీ భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాలలో అలా సాధ్యపడకపోవచ్చు. ఆయన వందేళ్లు పైబడి జీవించవచ్చు. 2047 సంవత్సరం అంటే భారతదేశం స్వాతంత్రం వచ్చి వందేళ్లు పూర్తి అయ్యే ఏడాది అన్నమాట. తప్పు లేదు. దేశం అభివృద్ధి కోసం ఆయన అలా వ్యాఖ్యానించి ఉండవచ్చు. కానీ తొంభై ఏళ్లు దాటిన తర్వాత కూడా అంత శక్తితో ఉంటారా? అనే సంశయం వస్తుంది. భారతీయ జనతా పార్టీలో అనుసరిస్తున్న ఒక విధానం ప్రకారం డెబ్బై ఐదేళ్లు దాటితే క్రియాశీలక పదవులలో ఉండరాదని చెబుతారు. అందువల్లే ఎల్.కె. అద్వాని, మురళీ మనోహర్ జోషి వంటివారు పదవుల నుంచి తప్పుకోవలసి వచ్చింది. కేవలం మర్యాదపూర్వక నేతలుగానే ఉన్నారు. ప్రస్తుతం మోదీ వయసు డెబ్బైనాలుగేళ్లు. ఈసారి గెలిస్తే టరమ్ పూర్తి అయ్యేసరికి ఆయన వయసు డెబ్బైతొమ్మిదేళ్లు అవుతుంది. ఒకపక్క ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ డెబ్బైఏడు ఏళ్ల వయసు వచ్చిందని విమర్శలు చేస్తున్న బీజేపీ పెద్దలు అదే మోదీ విషయంలో భిన్నంగా ఎలా మాట్లాడతారో తెలియదు. ఆయన ఆశిస్తున్నట్లు 2047 వరకు పదవులలో ఉంటే అప్పటికీ తొంభై ఏడేళ్ల వయసు వస్తుందన్నమాట. అప్పటివరకు ఆయన అధికారంలో ఉండడం సాధ్యమా అంటే ఏమి చెబుదాం. అలా జరిగితే అద్భుతమే అని అనాలి. కొంతమంది బాగా వయసు వచ్చేవరకు పదవులలో ఉన్న సందర్భాలు లేకపోలేదు. సీనియర్ నేత మొరార్జీ దేశాయ్ 81 ఏళ్ల వయసులో జనతా పార్టీ పక్షాన దేశ ప్రధాని అయ్యారు. మూడేళ్లపాటు ఆయన పదవి నిర్వహించిన తర్వాత రాజకీయాలకు దాదాపు దూరం అయ్యారని చెప్పాలి. ఎల్.కె. అద్వాని ప్రస్తుతం 90 ఏళ్ల పైబడి జీవిస్తున్నారు. కానీ ఆయన పదేళ్ల క్రితమే యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరం అయ్యారని చెప్పవచ్చు. అమెరికా దేశ అధ్యక్షుడు బిడెన్ ప్రస్తుత వయసు 82 ఏళ్లు. మరో సారి ఆయన పోటీలో ఉండవచ్చని చెబుతున్నారు. అలాగే ఆయన ప్రత్యర్థి డోనాల్డ్ ట్రంప్ ప్రస్తుత వయసు 78 ఏళ్లు. ఆయన కూడా పోటీ పడుతున్నారు. ఒకవేళ గెలిస్తే 82 ఏళ్ల వరకు అధికారంలో ఉండవచ్చు. అమెరికాలో అధ్యక్ష పదవి రెండు టరమ్‌లకే పరిమితం. మన దేశంలో అలాంటి నిబంధన ఏమీ లేదు. అందువల్ల ఒకసారి అత్యున్నత పదవిలోకి వచ్చినవారు దానిని వదలిపెట్టడానికి అంతగా ఇష్టపడరని జనం భావన. ప్రధాని మోదీ కూడా అదే తరహాలో ఉన్నారా అనే భావన వస్తుంది. ఆయన 2047 వరకు ప్రధానిగా ఉంటానని నేరుగా చెప్పకపోయినా, వికసిత్ భారత్ లక్ష్యం కోసం తనను దేవుడు పంపించాడని ఆయన ఫీల్ అవుతున్న తీరు చూస్తే అదే అనిపిస్తుంది. సాధ్యాసాధ్యాలను పక్కనబెడితే, నిజంగా ఆయన ఆ వయసు వరకు జీవించి ఉండి, దేశ ప్రధానిగా కొనసాగి, అభివృద్ధికి దోహదపడితే అభ్యంతరం లేదు. కానీ ఈ మధ్యకాలంలో మోదీ చేస్తున్న ప్రకటనలు కొంత ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. ఆయనలో తడబాటుతోపాటు పొరబడుతున్నారా అనే డౌటు వస్తుంది. ఉదాహరణకు.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రామాలయంపై బుల్ డోజర్ నడుపుతారని అనడం అత్యంత వివాదాస్పదం అయింది. మోదీ స్థాయికి అలా మాట్లాడకూడదని చెప్పాలి. అలాగే అవినీతి పరులను పార్టీలో చేర్చుకుంటూ, అవినీతిపరులని తానే ప్రకటించి మళ్లీ వారితో తానే పొత్తు పెట్టుకున్న తీరు గమనించిన తర్వాత మోదీ చెప్పేవాటికి, చేసేవాటికి చాలా తేడా ఉందన్న అభిప్రాయం కలుగుతుంది. అలాగే ముస్లింలకు సంబంధించి ఆయన ఒక్కోసారి ఒక్కో మాట చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ లోక్ సభ ఎన్నికలలో ఆశించినన్ని సీట్లు రావని మోదీ భయపడుతున్నారని, అందుకే హొదాకు తగ్గట్లు మాట్లాడడం లేదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. మోదీ చెప్పినవాటిలో ఒక్కటి మాత్రం పూర్తి నిజం. ఈ భూమ్మీద ఇంకా తాను ఎక్కాల్సిన మెట్లేవీ లేవని ఆయన చెప్పారు. భారత దేశంలో ప్రధానమంత్రి పదవిని మించి మరొకటి లేదన్నది తెలిసిందే. మోదీ చరిత్ర చూస్తే ఇది ఒకరకంగా అనూహ్యమైన రీతిలో అసాధారణమైన తీరుగా ఎదిగారని చెప్పవచ్చు. కేవలం ఒక సాధారణ ఆర్ఎస్ఎస్ కార్యకర్త ఈ విధంగా ఎదుగుతారని అనుకోలేం. కానీ మోదీ చేసి చూపించారు. ఇంత ఘనత సాధించిన మోదీ అంటే గౌరవమే కానీ, ఈసారి ఆయన ప్రసంగాలలో అభ్యంతర విషయాలు కనిపిస్తున్నాయి. బీజేపీకి 400 సీట్లు వస్తాయని పదే, పదే చెబుతున్నా, అది ఎంతవరకు సాధ్యమన్నది సంశయంగా ఉంది. యూపీ, మధ్యప్రదేశ్, రాజస్తాన్, కర్నాటక, బీహారు వంటి రాష్ట్రాలలో ఆశించిన స్థాయిలో బీజేపీ సీట్లు వస్తాయా అనేదానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు జాతీయ స్థాయి సెఫాలిజిస్టులు బీజేపీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజార్టీకి కాస్త అటు, ఇటుగా సీట్లు సంపాదించవచ్చేమో కానీ, 400 సీట్లు వస్తాయని అంచనాలు వేయడం లేదు. నిజానికి మోదీకి కాంగ్రెస్ కూటమిలో సరైన ప్రత్యర్థి లేకపోవడం ఆయనకు కలిసి వస్తున్న అంశం. రాహుల్ గాంధీ ఉన్నంతలో పోటీ ఇస్తున్నా, ఆయనలో మెచ్యూరిటీపై అనుమానాలు ఉన్నాయి. రాజకీయ వ్యూహాలలో కూడా వెనకబడి ఉంటున్నారు. కొన్నిసార్లు తెలివితక్కువగా కూడా ఉంటున్నారు. ఉదాహరణకు ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో కాస్త సఖ్యత కోసం ప్రయత్నించవలసిన రాహుల్ పనికట్టుకుని ఆయనకు వ్యతిరేకంగా పావులు కదపడం విస్తుపరుస్తోంది. తెలంగాణ రాజకీయాలలో ఉన్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సోదరి షర్మిలను ఏపీకి తీసుకువచ్చి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వడం ద్వారా ఇంకా కుట్రలు చేస్తున్నారన్న భావన కల్పించారు. అలాగే కర్నాటక, తెలంగాణలలో అధికారం కోసం ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇవ్వడంలో కూడా పాత్ర పోషించారు. జాతీయ స్థాయి మానిపెస్టోలో ప్రతి మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు ఇస్తామని చెప్పడం వంటి అంశాలవల్ల వారిపై నమ్మకం కుదరడం లేదు. ఇవన్ని మోదీకి కలిసివచ్చే పాయింట్లుగా ఉన్నాయి. మోదీ ప్రభుత్వం కొన్ని తప్పులు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ వాటిని అందిపుచ్చుకోలేకపోతోందని చెప్పాలి. ముఖ్యంగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై ఈడీని ప్రయోగించి జైలుకు పంపించిన వైనం ప్రజలలో విమర్శలకు దారి తీసిందని చెప్పాలి. యూపీఏ పదేళ్ల పాలనలో ఈడీ 34 లక్షల రూపాయలు పట్టుకుందని, అవి పిల్లాడి స్కూల్ బ్యాగులోకి కూడా రావని అన్నారు. అదే, తన పదేళ్ల పాలనలో ఈడీ 2200 కోట్ల రూపాయలు పట్టుకుందని, వాటిని తరలించడానికి 70 టెంపోలు కావాలని అన్నారు. 2014 ఎన్నికల సమయంలో లక్షల కోట్ల భారత సొమ్ము స్విస్ బ్యాంక్ ఖాతాలలో ఉన్నాయని, దానిని తెస్తే ప్రతి కుటుంబానికి పదిహేను లక్షలు ఇవ్వవచ్చని మోదీ అన్నారు. ఆ సంగతి పక్కనబెట్టి మోదీ కొత్తరాగం అందుకున్నట్లుగా ఉంది. పైగా బ్యాంకులలో వేల కోట్లు ఎగవేసినవారికి పార్టీ టిక్కెట్లు ఇస్తూ, తాను అవినీతి పార్టీ అని చెప్పిన తెలుగుదేశంతో పొత్తు పెట్టుకోవడం వంటివి చూస్తే మోదీ మాటలకు అర్థాలు వేరులే అనే అభిప్రాయం కలుగుతుంది.

# రాజు మరియు రాణి

### మండిలో ఆసక్తికరంగా ఎన్నికల సమరం

### విక్రమాదిత్యకు దీటుగా కంగనా

### ప్రత్యర్థిపై పదునైన విమర్శలు

### కంగనా పొలిటికల్ టూరిస్ట్ అంటూ విక్రమాదిత్య ప్రచారం

### ఆమె సినిమా 'క్వీన్'..



ఆయన ఒకనాటి రాజ్యానికి వారసుడు..! వీరి మధ్య ఎన్నికల సమరం రసవత్తరంగా సాగుతోంది. హిమాచల్‌ప్రదేశ్‌లో రాజకీయ కాక పుట్టిస్తోంది. ఇద్దరు అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్తూ ఆదరణ చూరగొనేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇంత చర్చనీయాంశం అవుతున్న నియోజకవర్గం మండి. ఇక్కడినుంచి బీజేపీ తరఫున పోటీకి దిగిన బాలీవుడ్ నటి కంగనా రనౌత్.. కాంగ్రెస్ అభ్యర్థి, రాంపూర్ రాజవంశానికి చెందిన విక్రమాదిత్యను ఎదుర్కొంటున్నారు. హిమాచల్‌లో ఓ సినీ స్టార్ బరిలో దిగడం తొలిసారి. ఇక్కడ మహిళకు బీజేపీ టికెట్ ఇవ్వడం ఇదే మొదటిసారి. విక్రమాదిత్య కుటుంబానికి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఈయన తండ్రి దివంగత వీరభద్రసింగ్ ఆరుసార్లు సీఎంగా పనిచేశారు. మండి నుంచి వీరభద్ర, ఆయన సతీమణి, హెచ్‌పీసీసీ చీఫ్ ప్రతిభాసింగ్ మూడేసిసార్లు మండి నుంచి విజయం సాధించారు. ప్రతిభా సిటింగ్ ఎంపీ కూడా. విక్రమాదిత్య ప్రస్తుతం రాష్ట్ర మంత్రి. విక్రమాదిత్య, కంగనా ఇద్దరూ అఫిడవిట్లలో తమకు రూ.90కోట్లకుపైగా ఆస్తులున్నట్లు ప్రకటించడంతో రాష్ట్రంలో ఇది ఇద్దరు ధనిక అభ్యర్థుల మధ్య పోటీగా మారింది.

కాంగ్రెస్, రాజ వంశీకులకే పట్టం!

రెండు ఉప ఎన్నికలు సహా ఇప్పటివరకు 19సార్లు ఎన్నికలు జరగ్గా కాంగ్రెస్ 13సార్లు నెగ్గింది. అంతేగాక 13సార్లు వివిధ రాజవంశీకులే గెలుపొందారు. కాగా, 17 అసెంబ్లీ స్థానాలతో మండి లోక్‌సభ నియోజకవర్గం ఆరు జిల్లాల్లో విస్తరించింది. ప్రఖ్యాత శీతల విడిది అయిన కులు-మనాలీ ప్రాంతం దీని పరిధిలో దే. 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వీటిలోని 12సీట్లను గెలుచుకుంది. 13.77 లక్షలకుపైగా ఓటర్లున్న మండిలో 6.78లక్షల మంది పురుషులు. 6.78లక్షల మంది మహిళలు. కంగనా తన ఇమేజ్‌కు తోడు ప్రధాని మోదీ, అయోధ్య రామ మందిరాన్ని నమ్ముకున్నారు. మహిళల ఓట్లమీద గురిపెట్టారు. విక్రమాదిత్య తమ కుటుంబ సేవలను ప్రస్తావిస్తూ ఓట్లడుగుతున్నారు. కాగా, కంగనాకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్‌మోర్చా ప్రచారంలోకి దిగింది. అయితే, కులు రాజవంశీకుడు మహేశ్వర్ సింగ్, కేంద్ర మాజీ మంత్రి సుఖ్‌రాం మనవడు ఆశ్రయ్ శర్మ, కార్గిల్ యుద్ధ వీరుడు బ్రిగేడియర్ కుశాల్ సింగ్ మద్దతు పలికారు. - సెంట్రల్ డెస్క్

వ్యక్తిగత విమర్శలతో గరంగరం

'జూనియర్ పప్పు', 'దారితప్పిన యువరాజు', 'మాట మీద నిలవని వ్యక్తి' అంటూ విక్రమాదిత్యను కంగనా విమర్శిస్తున్నారు. రూ.250 కోట్ల విలువైన శివ్‌ధన్ ప్రాజెక్టును సీఎం సుఖు నిలిపివేసినప్పుడు, మండి వర్సిటీ పరిధిని కుదించినప్పుడు ఎందుకు నోరెత్తలేదని నిలదీస్తున్నారు. తాను గెలిస్తే అన్ని ప్రాంతాలకూ రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తానని హామీ ఇస్తున్నారు. మండిని స్మార్ట్ సిటీ చేస్తానంటున్నారు. కంగనా విమర్శలకు విక్రమాదిత్య కూడా దీటుగానే బదులిస్తున్నారు. ఆమె స్థానికేతరురాలన్నారు. నెల రోజుల రాజకీయ పర్యటనకు వచ్చిన కంగనా జూన్ 4న ఎన్నికల ఫలితాల అనంతరం బాలీవుడ్‌కు వెళ్లిపోతారని ప్రజలకు వివరిస్తున్నారు. నిరుడు పెను వరదల సమయంలో ఆమె ఎక్కడున్నారని ప్రశ్నిస్తున్నారు. కంగనాను ఓడించి దేవభూమిని పరిశుద్ధం చేయాలని పిలుపునిస్తున్నారు.

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక


# మోదీకి చికిత్స చేయించండి

## మానసిక స్థితి దెబ్బతిన్నట్టుంది 'ఇండియా' నేతల ఘాటు వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, : ప్రధాని మోదీ చేసిన ముజ్రా వ్యాఖ్యలపై ఇండియా కూటమి పార్టీల నాయకులు ఘాటుగా స్పందించారు. "మోదీజీ మీ మానస్థితి ఏమైంది? ఎండలకు దెబ్బతిన్నట్టుంది. అమిత్‌షా, జేపీ నడ్డాలు ఆయనకు తక్షణమే చికిత్స చేయించాలి. బహుశ ఎండ వేడి ఆయన మెదడుపై ప్రభావం చూపిస్తున్నట్టుంది. ఏది బడితే అది మాట్లాడుతున్నారు" అని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా ఎక్స్‌లో పోస్టు చేశారు. మోదీ తన ప్రధాని పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడుకోవాలని ప్రియాంకగాంధీ అన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రధానీ ఉపయోగించని పదాలను ప్రతిపక్షాల విషయంలో మోదీ ఉపయోగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని పదవి పోతుందని మోదీ బాగా కలత చెందుతున్నారని, అందుకే ఇలాంటి భాష వాడుతున్నారని ఖర్గే అన్నారు. "నారీ శక్తి అంటూ వ్యాఖ్యానించిన నాయకుడు ఇప్పుడు 'ముజ్రా' అంటూ దిగజారి వ్యాఖ్యానిస్తున్నారు. పదేళ్ల పాలనలో జాగ్రత్తగా దాచుకున్న తన నిజస్వరూపాన్ని చవకబారు పదాలతో ఇప్పుడు బయటపెట్టుకున్నారు" అని టీఎంసీ ఎంపీ సాకేత్ గోఖలే విమర్శించారు. "మోదీ తన గొప్పతనం అనే భ్రాంతితో బాధపడుతున్నారు. అందుకే ఆయన నోటి నుంచి మటన్, మంగళసూత్రం, ముజ్రా వంటి పదాలు వస్తున్నాయి. ఆయనను చూస్తే బాధగా ఉంది" అని ఆర్జేడీ నేత మనోజ్ ఝా అన్నారు.

# కెనడాలో భారతీయ విద్యార్థులకు బహిష్కరణ ముప్పు



న్యూఢిల్లీ,: వలసదారులను స్వాగతించడంలో ముందుండే కెనడాలో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఈ విషయంలో అక్కడి ప్రభుత్వానికి ఇప్పుడు కెనడియన్ల నుంచే తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. ఆ దేశానికి చెందిన అతిచిన్న ప్రావిన్స్... ప్రిన్స్ ఎడ్వర్డ్ ఐలాండ్స్(పీఈఐ) అధిక సంఖ్యలో తరలివస్తున్న వలసదారులతో సతమతమవుతోంది. దీంతో తన ఇమిగ్రేషన్ పర్మిట్లను తగ్గించేందుకు ఇటీవల కొన్ని నిబంధనల్లో మార్పులు చేసింది. వలసదారులకు ఇచ్చే పర్మిట్లలో 25% కోత విధించింది. ఈ చర్య అంతర్జాతీయ విద్యార్థులపై ప్రభావం చూపింది. ప్రస్తుతం అక్కడున్న వందలాది మంది భారత విద్యార్థులు బహిష్కరణ ముప్పును ఎదుర్కొంటున్నారు. దీంతో నిబంధనల మార్పును వ్యతిరేకిస్తూ అక్కడి ప్రభుత్వంపై వీరు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత వలసదారులకు తామెందుకు వ్యతిరేకమో పీఈఐ వాసులు వివరించారు. తమ ప్రావిన్స్‌లో నివసిస్తున్న వలసదారులు తమ ఉపాధి అవకాశాలను హరిస్తున్నారని, కెనడాలో శాశ్వత నివాసానికి, పౌరసత్వానికి స్టూడెంట్ వీసాను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఆరోగ్య సంరక్షణ, గృహనిర్మాణ మౌలిక సదుపాయాల రంగాల్లో నెలకొన్న తీవ్ర ఒత్తిళ్ల నేపథ్యంలో వలసదారుల సంఖ్యను తగ్గించడానికి ప్రావిన్షియల్ నామినీ ప్రోగ్రామ్ (పీఎన్‌పీ) ఇమిగ్రేషన్ నిబంధనల్లో మార్పులు చేసినట్లు పీఈఐ ప్రధాని తెలిపారు. పీఈఐ 2018లో 1,070 పీఎన్‌పీ స్లాట్లు ప్రకటించింది. 2023లో వీటి సంఖ్య 2,050కి చేరింది. ప్రస్తుతం దీనిపై 25శాతం కోత విధించి 1,600కు తగ్గించినా కూడా 2018తో పోలిస్తే ఇది 75శాతం ఎక్కువేనని నివేదికలు పేర్కొంటున్నాయి.

16 మంది మృతికి కారకుడైన డ్రైవర్‌కు బహిష్కరణ శిక్ష

దారుణ రోడ్డు ప్రమాదానికి కారకుడైన భారత మూలాలు ఉన్న ట్రక్ డ్రైవర్‌కు కెనడా ప్రభుత్వం బహిష్కరణ శిక్ష విధించింది. తిరిగి భారత్‌కు వెళ్లిపోవాలని ఆదేశించింది. జస్‌కీరత్ సింగ్ సిద్ధు అనే డ్రైవర్ 2018 ఏప్రిల్ 6న సిగ్నల్‌ను దాటి ట్రక్‌ను ముందుకు నడిపించి జూనియయభ్యులు వెళ్తున్న బస్సును ఢీకొట్టాడు. దాంతో 16 మంది హాకీ క్రీడాకారుర్ హాకీ టీం సలు మరణించగా, 13 రణించగామంది గాయపడ్డారు. ప్రమాదకరంగా వాహనం నడపడం సహా 16 విధాలుగా నేరం చేశాడని గుర్తించిన కోర్టు 2019లో జైలు శిక్ష విధించింది. గత ఏడాది ఆయన పెరోల్‌పై విడుదలయ్యాడు. శు క్రవారం మరోసారి పరిశీలన జరిపిన ఇమ్మిగ్రేషన్ అండ్ రిఫ్యూజీ బోర్డు ఆయనను భారత్‌కు తిప్పి పంపించివేయాలని నిర్ణయించింది. అయితే, దీనిపై అప్పీలు చేస్తామని సిద్ధు చెప్పారు.

# మానవ తప్పిదమే.. రాజ్‌కోట్ ఘటనపై గుజరాత్ హైకోర్టు ఆగ్రహం




న్యూఢిల్లీ/ గాంధీనగర్:గుజరాత్‌లోని రాజ్ కోట్ గేమింగ్ జోన్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో తొమ్మిది మంది పిల్లలతో సహా మృతుల సంఖ్య 33కి చేరింది. ఈ విషాద ఘటనపై గుజరాత్ హైకోర్టు స్పెషల్ బెంచ్ ఆదివారం ప్రత్యేకంగా విచారించింది. రాజ్‌కోట్ ఘటన మానవ తప్పిదమని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఎందుకిలా..?

జస్టిస్ బీరెన్ వైష్ణవ్, జస్టిస్ దేవన్ దేశాయ్‌లతో కూడిన ధర్మాసనం మాట్లాడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "అధికారుల నుంచి అనుమతులు లేకుండానే ఇలాంటి గేమింగ్ జోన్లు, వినోద కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అహ్మదాబాద్, వడోదర, సూరత్, రాజ్‌కోట్ మునిసిపల్ కార్పొరేషన్‌ల న్యాయవాదులు సోమవారం మా ఎదుట హాజరు కావాలి. నిబంధనలు గాలికొదిలి వీటి ఏర్పాటుకు అనుమతించిన అధికారుల వివరాలను సమర్పించాలి' అని న్యాయస్థానం కోరింది. గుజరాత్ సమగ్ర సాధారణ అభివృద్ధి నియంత్రణ నిబంధనల(%+ణజ=%)లోని లొసుగులను రాజ్‌కోట్‌లోని గేమింగ్ జోన్ ఉపయోగించుకుందని మీడియాలో వచ్చిన కథనాలను చూసి ఆశ్చర్యపోయినట్లు కోర్టు తెలిపింది.

ప్రజా భద్రతకు ముప్పు!

" ఈ ఎంటర్‌టైన్‌మెంట్ జోన్‌లు అవసరం లేకుండా వచ్చాయని అర్థం అవుతోంది. అగ్నిమాపక ఎన్‌ఓసీ, నిర్మాణ అనుమతులు సహా అవసరమైన అనుమతులు, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు తీసుకోవడానికి ఏర్పడిన అడ్డంకులను అధిగమించడానికి రాజ్‌కోట్‌లోని టీఆర్పీ గేమ్ జోన్‌లో తాత్కాలిక నిర్మాణాలు సృష్టించారు. రాజ్‌కోట్ మాత్రమే కాదు, అహ్మదాబాద్‌లో కూడా ఇటువంటి గేమ్ జోన్‌లు వచ్చాయి. అవి ప్రజా భద్రతకు ముప్పుగా మారాయి" అని హైకోర్టు పేర్కొంది.

# పాఠశాలల్లో నో బ్యాగ్ డే..

**ప్రతి నెలా మూడో శనివారం అమలు**
**అన్ని తరగతులకు డిజిటల్ బోధన**
**9 గంటలకే ప్రారంభం కానున్న బడులు**
**కొత్త విద్యా ఏడాదిలో 229 పనిదినాలు**
**ఈసారి 20 రోజుల ముందే క్యాలెండర్**
**ఏడో తరగతి గణితం బోధనపై స్పష్టత**
**పాఠశాల విద్యాశాఖ అకడమిక్ క్యాలెండర్**



హైదరాబాద్, : విద్యా సంవత్సరం ప్రారంభమైందంటే స్కూల్ బ్యాగ్స్‌పై చర్చ పెద్దఎత్తున జరుగుతుంది. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థుల బరువు కంటే వారి పుస్తకాల బరువు ఎక్కువగా ఉంటోందన్న విమర్శలు ఉన్నాయి. దీంతో చిన్నారులకు వెన్నెముక సమస్యలు వస్తున్నాయని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానం అమలు చేయనుంది. నెలకో రోజు 'నో బ్యాగ్ డే'గా ప్రకటించింది. ప్రతి నెలా మూడో శనివారం విద్యార్థులు పాఠశాలకు పుస్తకాలు లేకుండా రావాల్సి ఉంటుంది. ఆ రోజు విద్యార్థుల బోధనకు సంబంధించి ఎస్‌సీఈఆర్టీ ప్రత్యేక ప్రణాళిక ప్రకటించనుంది. ఈ విధానం కొత్త విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి రానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు దీనిని తప్పనిసరిగా పాటించాలి. కొత్త విద్యా సంవత్సరం వచ్చే నెల 12 నుంచి ప్రారంభమై 2025 ఏప్రిల్ 23న ముగుస్తుంది. దీనికి సంబంధించిన అకడమిక్ క్యాలెండరును పాఠశాల విద్యా శాఖ శనివారం విడుదల చేసింది. ఫార్మేటివ్ అసెసమెంట్ (ఎఫ్‌ఏ), సమ్మేటివ్ అసెసమెంట్ (ఎస్‌ఏ) పరీక్షలతో పాటు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించే తేదీలు ప్రకటించింది. మార్చి 2025లో పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహిస్తారు. మొత్తం సంవత్సరంలో 229 పనిదినాలు ఉన్నాయి. అన్ని తరగతులకు సాఫ్ట్‌నెట్ ద్వారా డిజిటల్ తరగతుల బోధన తప్పనిసరి చేశారు. ప్రతీ రోజు 20-25 నిమిషాల పాటు ఈ ప్రసారాలు ఉంటాయి. ప్రసారాలకు ముందు ఉపాధ్యాయులు 5 నిమిషాల పాటు ఆ రోజు తరగతికి సంబంధించి విద్యార్థులకు వివరించాలి. పాఠ్యాంశాలపై విద్యార్థులకు లోతైన అవగాహనకు ఈ విధానం దోహదపడుతుందని ప్రభుత్వం పేర్కొంది. నైతిక విలువలు, లైఫ్ స్కిల్స్‌పై ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రతీ రోజు ప్రార్థన సమయంలో 5 నిమిషాలు యోగా/ధ్యానం కోసం కేటాయించారు.

ఏడో తరగతి గణితంపై స్పష్టత

6, 7 తరగతులకు గణితం ఎవరు బోధించాలన్న విషయంపై గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో వివాదం నెలకొంది. మ్యాథ్స్ టీచర్, సైన్స్ టీచర్‌లో ఈ బాధ్యతను ఎవరు నిర్వర్తించాలన్న విషయంపై స్పష్టత లేకపోవడంతో అనేక పాఠశాలల్లో విద్యార్థులు గణిత బోధనకు దూరమయ్యేవారు. ఈ అంశంపై ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఈ అకడమిక్ క్యాలెండరులో ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. 6, 7 తరగతుల గణిత శాస్త్రాన్ని ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ బోధించాలని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శనివారం ఉత్తర్వులు జారీచేశారు.

20 రోజుల ముందే క్యాలెండర్

అకడమిక్ క్యాలెండరును ప్రతీ ఏటా విద్యాసంవత్సరం ప్రారంభానికి ఒక రోజు ముందు ప్రకటిస్తుండగా ఈసారి 20 రోజుల ముందు ప్రకటించడంపై విద్యా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ప్రభుత్వ నిర్ణయంతో విద్యా ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు సమయం లభిస్తుందని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే జంగయ్య, చావ రవి పేర్కొన్నారు. 9 గంటలకే పాఠశాలలు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల వేళలు గతంలో ఉదయం 9.30 నుంచి ఉండగా దీనిని 9 గంటలకు మార్చారు. ప్రాథమిక పాఠశాలల (1-5 తరగతులు) ఉదయం 9 నుంచి 4, హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ఉదయం 8.45 నుంచి మధ్యాహ్నం 3.45 వరకు ఉంటాయి. ప్రాథమికోన్నత పాఠశాలలు ఉదయం 9 నుంచి 4.15 వరకు, ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 వరకు పనిచేస్తాయి. ఇవి రెండూ జంట నగరాల్లో ఉదయం 8.45 నుంచి 4 గంటల వరకు ఉంటాయి.

# దేశంలో సమసిపోనున్న మావోయిస్టు సమస్య



న్యూఢిల్లీ, : రానున్న రెండు మూడేళ్లలో దేశంలో మావోయిస్టు సమస్య పూర్తిగా సమసిపోతుందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఆదివారం న్యూఢిల్లీలో అమిత్ షా మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. పశుపతినాథ్ నుంచి తిరుపతి వరకు ఉన్న మావోయిస్టు కారిడార్‌లో 'వారి' జాడలే లేవన్నారు. కానీ ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాల్లో మినహా దేశంలో మరెక్కడ మావోయిస్టుల సమస్య లేదని చెప్పారు. అయితే గత అయిదేళ్ల ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం వల్లే.. ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించ లేకపోయామన్నారు. అయితే బీజేపీ ప్రభుత్వం ఆ రాష్ట్రంలో కొలువు తీరిన.. ఈ అయిదునెలల్లో మావోయిస్టుల సమస్యను పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపట్టిందని ఆయన వివరించారు. ఆ క్రమంలో ఆ రాష్ట్రంలో మావోయిస్టులు.. ఎదురు కాల్పుల్లో ఎంత మంది మరణించారో, ఎంత మంది అరెస్ట్ అయ్యారో.. ఎంత మంది లొంగిపోయారో.. అన్నీ గణాంకాలతో సహా అమిత్ షా వివరించారు. అలాగే కేంద్రంలో గత యూపీఏ ప్రభుత్వ హయాంలో ఈ సమస్య ఎలా ఉంది.. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఈ సమస్య ఎలా ఉందనే విషయాన్ని అమిత్ షా సోదాహరణగా విశదీకరించారు. అలాగే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సైతం అమిత్ షా ఈ సందర్భంగా వివరించారు. ఇక ఝుర?ండ్, బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో సైతం మావోయిస్టులే లేరని అమిత్ షా స్పష్టం చేశారు.

# కప్పులు కడిగి టీలు అందిస్తూ పెరిగా...



మీర్జాపూర్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తన బాల్యాన్ని గుర్తుచేసుకున్నారు. చిన్నతనంలో తాను కప్ ప్లేట్లు కడుగుతూ, టీలు అందిస్తూ పెరిగానని చెప్పారు. మోదీకీ, టీకి మధ్య చాలా లోతైన సంబంధం ఉందన్నారు. ఉత్తరప్రదేశ్ లోని మీర్జాపూర్‌లో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడుతూ, సమాజ్‌వాదీ పార్టీకి ఓటు వేసి దానిని వృథా చేసుకోవద్దన్నారు. సుస్థిరమైన ప్రభుత్వానికే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. 'ఇండియా' కూటమి నేతల గురించి అందరికీ తెలుసునని, వారు మతతత్వ, కులతత్వవాదులని ప్రధాని విమర్శలు గుప్పించారు. ఎప్పుడు వాళ్ల ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కులం ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. యాదవకులంలో ఎందరో పేరున్న వ్యక్తులున్నప్పటికీ తమ కుటుంబ సభ్యులకే అఖిలేష్ టిక్కెట్లు ఇస్తుంటారని ఎద్దేవా చేశారు. "సమాజ్‌వాదీ నేతలు పట్టుబడిన టెర్రరిస్టులను కూడా విడిచిపెట్టేస్తారు. విభేదించిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తుంటారు. ఉత్తరప్రదేశ్, పూర్వాంచల్‌ను మాఫియాకు స్వర్గధామం చేస్తుంటారు. సమాజ్‌వాదీ ప్రభుత్వంలో లైఫ్ కావచ్చు, ల్యాండ్ కావచ్చు.. ఎప్పుడు లాగేసుకుంటారో ఎవరికీ తెలియదు. మాఫియాను ఓటు బ్యాంకుగా వారు చూస్తుంటారు" అని మోదీ విమర్శలు గుప్పించారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని కూడా 'ఇండి' కూటమి ఇప్పుడు తమ లక్ష్యంగా చేసుకుందని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల నుంచి రిజర్వేషన్లను ఊడలాక్కోవాలనుకుంటోందని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఉండరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతోందన్నారు. పోలీస్, పీఏసీలో కూడా ముస్లింలకు 15 శాతం రిజర్వేషన్ ఇస్తామని సమాజ్‌వాదీ పార్టీ ప్రకటించిందని, వారి ఓటు బ్యాంకు కోసమే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను ఊడలాక్కోవాలని అనుకుంటోందని చెప్పారు. పేదలు, దళితులు, వెనుకబడిన తరగతుల వారి కోసం తాము అంకితభావంతో పనిచేస్తామని మోదీ భరోసా ఇచ్చారు.

# ఇది రింగ్ కాక మరేమిటి..?




హైదరాబాద్, : రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి నిప్పులు చెరిగారు. రైతన్నల నుంచి సేకరించిన ధాన్యంపై కన్ను వేసి అవినీతి దందాకు ఈ సర్కార్ తెర తీసిందని ఆయన ఆరోపించారు. సన్న బియ్యం కొనుగోలులో రూ. వెయ్యి కోట్ల కుంభకోణం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ఈ కుంభకోణంలో ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు ఢిల్లీ పెద్దల ప్రమేయం కూడా ఉందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అంటే స్కీమ్‌లు.. కాంగ్రెస్ అంటే స్కామ్‌లని ఆయన అభివర్ణించారు. ఆదివారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. గల్లీమే లూటో ఢిల్లీలో భాటో అన్నదే కాంగ్రెస్ పార్టీ నీతి అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే కుంభకోణాల కుంభమేళ అని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే బి ట్యాక్స్, యూ ట్యాక్స్‌తోపాటు ఆర్ఆర్ ట్యాక్స్ రాజ్యమేలుతుందని గుర్తు చేశారు. అయితే ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. తమ జేబు నింపుకోనే ప్రయత్నం చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేటీఆర్ మండిపడ్డారు. 35 లక్షల ధాన్యం విక్రయం కోసం గ్లోబల్ టెండర్ల పేరుతో మొదటిగా స్కాంకు.. అలాగే 2.20 లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలు ప్రక్రియ ద్వారా రెండో స్కామ్‌కు ఈ ప్రభుత్వం తెర తీసిందన్నారు. మొత్తం రూ. వెయ్యి కోట్ల స్కాం జరిగిందని కేటీఆర్ గుర్తు చేశారు. 2100 క్వింటాలు చొప్పున ధాన్యం కొంటామని మిల్లర్లు అంటున్నా వారికి ఇవ్వకుండా గ్లోబల్ టెండర్ల పేరుతో కుట్రకు స్కెచ్ వేశారన్నారు. ఇక ఈ గ్లోబల్ టెండర్లను.. కేంద్రీయ భండార్, ఎల్జీ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ కంపెనీ, నాకాఫ్ అనే సంస్థలు దక్కించుకున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సంస్థల్లో కేంద్రీయ బండార్‌ను గతంలో తమ ప్రభుత్వం బ్లాక్ లిస్టులో పెట్టిందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. అదీకాక సదరు సంస్థకు నిబంధనల్లో మినహాయింపు ఇచ్చి మరీ బ్లాక్ లిస్టు కంపెనీని టెండర్లలో పాల్గొనేలా చేసిందని విమర్శించారు. ఈ నాలుగు సంస్థలు కేవలం ధాన్యం మాత్రమే సేకరించుకుని వెళ్లాలి.. కానీ మిల్లర్ల వద్ద డబ్బులు తీసుకొని మనీ లాండరింగ్‌కు పాల్పడుతున్నాయని కేటీఆర్ విమర్శించారు. ఇక గత ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ చేసిన సంస్థకు ఎందుకు అనుమతి ఇచ్చిందో.. ఈ రేవంత్ రెడ్డి సర్కార్ చెప్పాలని డిమాండ్ చేశారు. అందులో రూ. వందల కోట్లు మీకు ముట్టిన విషయంపై కూడా రాష్ట్ర ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అవసరాల కోసం సేకరించాల్సిన 2.20 లక్షల సన్న బియ్యం కొనుగోలులో రూ.300 కోట్లు అవినీతికి తెర లేపిందన్నారు. రాష్ట్రంలో రూ.35 రూపాయలకు కొత్త సన్నబియ్యం అందుబాటులో ఉంటే ఈ ప్రభుత్వం రూ.57 రూపాయలకు కిలో చొప్పున కొంటుందని చెప్పారు. ఇక సన్న బియ్యం కొనుగోలుకు కూడా గ్లోబల్ టెండర్ అనే కుట్రకు లేపిందన్నారు. ధాన్యం సేకరణలో కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టిన అవే నాలుగు కంపెనీలకు బియ్యం కొనుగోలును సైతం అవే సంస్థలకు కట్టబెట్టిందని పేర్కొన్నారు. నాలుగు సంస్థలు దాదాపు ఒకే ధరకు టెండర్ వేశాయంటే... ఇది రింగు కాక మరేమిటని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ ఈ సందర్భంగా సూటిగా ప్రశ్నించారు. ఈ రెండింటిలో మొత్తం రూ.1,100 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రేవంత్ రెడ్డి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని ఆరోపించారు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఆదేశాలు అనుమతి లేకుండా ఏమీ జరగదనే విషయం అందరికీ తెలుసునని కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ మొత్తం స్కామ్‌లో బిజెపి పాత్ర కూడా ఉందని కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరిగే ధాన్యం సేకరణ, కనీస మద్దతు ధర అమలు, బియ్యం సేకరణ తదితర అంశాలన్నీ కేంద్ర ప్రభుత్వ సంస్థ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధీనంలో జరుగుతాయన్నారు. అయితే ఈ అంశంలో అవినీతి జరిగిందంటూ బిజెపి శాసనసభా పక్ష నేత స్వయంగా చెబుతున్నారన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి దాకా స్పందించ లేదన్నారు. దీనిని ఏమనుకోవాలని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంలో పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగిన కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. ఈ రెండు టెండర్ల వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని కేటీఆర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించాలన్నారు. ఇక వ్యవహారంలో కేంద్రం, ఎఫ్‌సీఐ, రేవంత్ సర్కార్ స్పందించకుంటే.. ఈ వ్యవహారాన్ని వదిలిపెట్టమన్నారు. న్యాయపరంగా కేసులు వేసి దోషులను ప్రజల ముందు నిలబెడతామన్నారు. ఈ కుంభకోణాలకు సంబంధించిన ఆధారాలతో.. వీళ్ళందరిని కోర్టుతోపాటు ప్రజా కోర్టులోనూ ఎండగడతామమని కేటీఆర్ స్పష్టం చేశారు.